ప్రతి అక్షరం - ప్రజల కోసం
# రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 311
శుక్రవారం 16 మే 2025
చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్
HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## టెస్ట్ కెప్టెన్ రేసులోకి మరో పేరు!

రెండేళ్ల పాటు కెప్టెన్‌గా రవీంద్ర జడేజా?!



07

## పునరుద్ధరించకపోతే
# జైలుకే!



### కంచెగచ్చిబౌలి భూముల్లో పర్యావరణం పునరుద్ధించాలని సుప్రీం ఆదేశం



- యథాస్థితి కొనసాగించకుంటే జైలు తప్పదని హెచ్చరిక
- భూములపై మరోమారు సుప్రీం విచారణ
- జూలై 18కి వాయిదా వేసిన ధర్మాసనం

**న్యూఢిల్లీ, రోమింగ్ న్యూస్:** హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. పర్యావరణ అనుమతులు తీసుకున్నారా? లేదా? అనేది స్పష్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. లాంగ్ వీకెండ్ చూసి ఎందుకు చర్యలు మొదలు పెట్టారని ధర్మాసనం మరోసారి ప్రశ్నించింది. నష్టాన్ని పూడ్చేందుకు తీసుకునే చర్యలను స్పష్టంగా చెప్పాలంది. కేంద్ర సాధికార సంస్థ దాఖలు చేసిన నివేదికపై కౌంటర్ దాఖలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది సమయం కోరారు.

మిగతా 2 లో



## సరస్వతీ పుష్కరాలు
# షురూ



### కాళేశ్వరం వద్ద సీఎం, మంత్రుల పుణ్యస్నానాలు

- భారీగా తరలివస్తున్న భక్తులు
- 12 రోజుల పాటు పుష్కరాలు
- ప్రత్యేక ఏర్పాట్లు చేసిన అధికారులు
- సరస్వతీమాత విగ్రహాన్ని ఆవిష్కరించిన రేవంత్‌రెడ్డి

కాళేశ్వరం వద్ద సరస్వతీ పుష్కరాలు ప్రారంభమయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం క్షేత్రంలోని త్రివేణి సంగమంలో సరస్వతి నది పుష్కరాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సరస్వతీ పుష్కరస్నానం ఆచరించారు.

**కాళేశ్వరం, రోమింగ్ న్యూస్:** గురువారం సాయంత్రం కాళేశ్వరం చేరుకున్న సీఎం రేవంత్.. సరస్వతీ పుష్కర ఘాట్ ను ప్రారంభించారు. అనంతరం మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పుష్కరస్నానం ఆచరించారు. ఆ తర్వాత సరస్వ తీదేవి విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. అనంతరం నదీ మాతకు హారతి ఇచ్చారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 10 అడుగుల సరస్వతిదేవి విగ్రహాన్ని, భక్తుల వసతి కోసం నిర్మించిన 86 గదుల సముదాయాన్ని సీఎం ప్రారంభించారు. గోదావరి, ప్రాణహిత నదులతో పాటు అంతర్వాహినిగా

మిగతా 2 లో

## ఈ అధికారం మీకెవరిచ్చారు?

- రాజ్యాంగంలో ప్రొవిజన్ ఉందా?
- రాష్ట్రపతి, గవర్నర్లను ఎలా ఆదేశిస్తారు
- తమిళనాడు గవర్నర్ కేసులో తీర్పుపై అభ్యంతరం
- సుప్రీం తీర్పుపై ప్రశ్నలు సంధించిన రాష్ట్రపతి
- రాజ్యాంగ ధర్మాసనం సమాధానం ఇస్తుందా అన్న ఉత్కంఠ




04



## క్యాన్సర్‌తో మృతి చెందిన కుటుంబానికి
# బాసట

రూ.7లక్షల ఆర్థిక సాయం అందించిన సిఎం రేవంత్



## కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత

ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ముష్కరుల హతం

02

## పాక్ అణ్వాయుధాల
# గుట్టు తేల్చాలి



- వాటి రక్షణపై అనుమానాలు ఉన్నాయి
- అంతర్జాతీయ అణు ఇంధన ఏజెన్సీస్వాధీనం చేసుకోవాలి
- పాక్ కుట్రలను తిప్పికొట్టిన భారత దళాలకు సెల్యూట్
- కాశ్మీర్ పర్యటనలో రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్



## తెలుగింటి కాంతల్లా..

ప్రపంచ హెరిటేజ్ విలేజ్ భూదాన్ పోచంపల్లి, ఆధ్మాతిక క్షేత్రమైన యాదగిరిగుట్టలో గురువారం ప్రపంచ సుందరీమణులు పర్యటించారు. మిస్ వరల్డ్ పోటీదారులకు ఆలయ సంప్రదాయం ప్రకారం అధికారులు ఘన స్వాగతం పలికారు. యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్నారు. తెలంగాణ సంప్రదాయ దుస్తులు ధరించి, ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తెలుగింటి కాంతల్లా కనిపించారు.



03

### అణగారిన వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత

- ఆ భయంతోనే కులగణనకు మోడీ అంగీకారం
- బిహార్ పర్యటనలో రాహుల్ విమర్శలు



03

### తక్షణమే చెల్లించండి

సీఎంకు బండి లేఖ

- రూ.8 వేల కోట్ల ఫీజులు బకాయిలు
- హుస్నాబాద్, సిరిసిల్లలో సైనిక్‌స్కూల్
- రాజ్‌నాథ్‌సింగ్‌తో చర్చించా..


### వక్ఫ్ సవరణ బిల్లు కేసు

- మే20కి వాయిదా వేసిన సుప్రీం కోర్టు

02



# వక్ఫ్ సవరణ బిల్లు కేసు




**న్యూఢిల్లీ,మే 15 :** వక్ఫ్ సవరణ చట్టం 2025 రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌లపై మే 20న విచారణ చేపడతామని సుప్రీంకోర్టు గురువారం వెల్లడించింది. ఈ కేసులో మధ్యంతర ఉపశమనం అవసరమా కాదా అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ ఎ.జి.మసిహ్‌లతో కూడిన ధర్మాసనం పరిశీలించనుంది. అప్పటివరకు, కేంద్ర ప్రభుత్వం చట్టంలోని నిబంధనలు అమలు చేయదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఇచ్చిన హామీ కొనసాగుతుందని ధర్మాసనం తెలిపింది. ఈ పిటిషన్‌ల విచారణ నుండి భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా తప్పుకున్న సంగతి తెలిసిందే. ఈ నెల 13న తాను పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో ఈ అంశంపై ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులను జారీ చేయాలనుకోవడం లేదని లేదా రిజర్వ్ చేయాలని కూడా అనుకోవడం లేదని మే 5న విచారణ సందర్భంగా జస్టిస్ సంజీవ్ ఖన్నా వ్యాఖ్యానించారు. ఈ వక్ఫ్ సవరణ చట్టాన్ని సవలు చేస్తున్న పిటిషన్‌లపై తదుపరి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ బి.ఆర్.గవారు నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపడుతుందని అన్నారు. విచారణను నేటికి వాయిదే వేశారు.

# కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత




**శ్రీనగర్, మే 15:** జమ్మూకశ్మీర్ అవంతిపొరాలో ఎన్‌కౌంటర్ జరిగింది. నాదర్, ట్రాల్ ప్రాంతాల్లో భద్రతాబలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఎన్‌కౌంటర్ కొనసాగింది. అటవీప్రాంతంలో ఉగ్రవాదులు నక్కి ఉన్నారన్న సమాచారంతో భద్రతాబలగాలు రంగంలోకి దిగాయి. ఈ నేపథ్యంలోగురువారం ఉదయం భద్రతాబలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో జైషే మహ్మద్‌కు చెందిన ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు హతం చేశాయి. కాగా జమ్మూకశ్మీర్‌లో గడిచిన 48 గంటల్లో ఇది రెండో ఎన్‌కౌంటర్. జమ్మూకశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో ఉగ్రవాదులు దాగి ఉన్నారన్న అనుమానంతో భద్రతాబలగాలు గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. అటవీప్రాంతాల్లో అణువణువు జల్లెడపడుతున్నాయి. సమస్యాత్మక ప్రాంతాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. పహల్గాం నిందితులు, ఉగ్రవాదులను భద్రతాబలగాలు వెంటాడుతూనే ఉన్నాయి. ఆ వేటలో భాగంగానే ఎన్‌కౌంటర్లు జరుగు తున్నాయి. కొన్ని కొత్త ప్రదేశాల్లో ఉగ్రవాదులు దాగి ఉన్నట్లు– గుర్తించిన భద్రతా బలగాలు వారి కోసం గాలింపు చర్యలు చేపట్టాయి. పాకిస్థాన్ నుంచి వచ్చిన చొరబాటు– ఉగ్రవాదులను మట్టుబెడుతున్నాయి. గురువారం ఉదయం టెర్రరిస్టుల కోసం గాలించగా నాదర్ , ట్రాల్ ప్రాంతాల్లో తారసపడ్డారు. భద్రతా బలగాలను చూసిన వెంటనే ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. వెంటనే భద్రతాబలగాలు కూడా ప్రతిగా కాల్పులు జరుపుతున్నాయి. అయితే ఈ కాల్పుల్లో ఓ ఉగ్రవాది మరణించినట్లు– సమాచారం. మరో ముగ్గురు నలుగురు ఉగ్రవాదులు ఉండవచ్చనే అనుమానాలు ఉన్నాయి. అవంతిపొరాలో ఎదురుకాల్పులపై కేంద్ర హోంశాఖ, రక్షణ శాఖ ఆరా తీసింది. రెండు రోజుల క్రితం కూడా షోపియాన్ ప్రాంతంలో జిన్‌పాథర్ కెల్లర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. ఆపరేషన్ కెల్లార్ పేరుతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఉగ్రవాదులు హతమవడంతో పాటు– భారీగా ఆయుధాలను స్వాధీనం చేస్తున్నారు. అంతేకాకుండా మందుగుండు సామాగ్రిని కూడా భద్రతాబలగాలు స్వాధీనం చేసుకున్నారు. మొత్తానికి పహల్గాం దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులను పట్టు–కోవాలనే సంకల్పంతో భద్రతాబలగాలు ముందుకు సాగుతున్నాయి.

# సౌదీలో తెలంగాణ వాసి అనుమానాస్పద మృతి

**సూర్యాపేట, మే 15 :** సౌదీ అరేబియాలో కోదాడకు చెందిన వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. షేక్ తాజుద్దీన్ సౌదీలో పదేళ్లుగా కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 8న కాలిన గాయాలతో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ విషయాన్ని సౌదీ పోలీసులు ఆలస్యంగా తాజుద్దీన్ కుటు–ంబసభ్యులకు తెలియజేశారు. సౌదీలో కపిల్ అనే వ్యక్తితో తాజుద్దీన్‌కు కొద్ది రోజులుగా గొడవలున్నాయని, అతడే కాల్చి చంపి ఉంటాడని కుటు–ంబసభ్యులు ఆరోపిస్తున్నారు. మృతదేహాన్ని కోదాడకు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం సాయం చేయాలని కోరుతున్నారు.

# చెరువులో దూకి ఎయిమ్స్ విద్యార్థి ఆత్మహత్య

**యాదాద్రి భువనగిరి,మే15:** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ పెద్దచెరువులో దూకి ఎయిమ్స్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎయిమ్స్‌లో అబిజిత్ జాయ్ అనే విద్యార్థి ఎంబిబిఎస్ నాలుగో సంవత్సరం చదువుతున్నాడు. గురువారం ఉదయం అభిజిత్ చెరువుతో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు మృతదేహాన్ని చెరువులోని నుంచి బయటకు తీశారు.మృతుడి అభిజిత్ జాయ్ గా పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# కాళేశ్వరం వద్ద సరస్వతీ పుష్కరాలు షురూ

మొదటి పేజీ తరువాయి

సరస్వతి నది కలిసే ఈ త్రివేణి సంగమంలో ఈ నెల 26 వరకు ఈ మహాక్రతువు జరగనుంది. బృహస్పతి (గురువు) మిథున రాశిలోకి ప్రవేశంతో సరస్వతి నదికి పుష్కరాలు మొదల య్యాయి. బుధవారం రాత్రి 10.35 గంటలకే బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించి పుష్కరకాలం ప్రారంభమవుతున్నా.. గురువారం సూర్యోదయం నుంచి పుష్కర స్నానాలు ఆచరించాలని కాళేశ్వరం ఆలయ అర్చకులు వివరించారు. దీంతో గురువారం వేకువజామున 5.44 గంటలకు సరస్వతి ఘాట్ వద్ద శ్రీగురు మదనానంద సరస్వతి పీఠాధిపతి మాధవానంద ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్కరాలను లాంఛనంగా ప్రారంభించారు. కాగా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరం వద్ద గోదావరి, ప్రాణహిత, సరస్వతీ నదులు కలిసి త్రివేణి సంగమంగా ప్రవహిస్తోంది. కాళేశ్వర క్షేత్రం వద్ద త్రివేణి సంగమ తీరంలో ఇవాల్టి నుంచి ఈనెల 26వ తేదీ వరకు సుమారుగా 12 రోజుల



పాటు– సరస్వతీ నది పుష్కరాలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కాళేశ్వరం యాప్, వెబ్ పోర్టల్‌ను ప్రారంభించి, భక్తులు సాంకేతికంగా పొందే సేవలను సైతం అందులో పొందుపరిచారు. సదరు పుష్కరాల సందర్భంగా ప్రతి రోజు సుమారు 50 వేలకు పైగా భక్తులు వచ్చి పుష్కర స్నానం చేయడంతో పాటు– పిండప్రదానం, దంపతీ స్నానం, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వార్లను దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు– చేశారు.

# పునరుద్ధరించకపోతే జైలుకే!

మొదటి పేజీ తరువాయి

పర్యావరణానికి జరిగే నష్టాన్ని పూడ్చే చర్యలు చేపట్టకపోతే సీఎస్ సహా కార్యదర్శులు జైలుకు పోవాల్సి ఉంటుందని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా విజిల్ బ్లోయర్స్, విద్యార్థులపై కేసుల విషయాన్ని పలువురు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆ కేసులు కొట్టివేయాలని అప్లికేషన్ దాఖలు చేసినట్లు– తెలపగా.. ఈ పిటిషన్‌తో కలిపి విచారించడం కుదరదని సీజేఐ స్పష్టం చేశారు. కావాలనుకుంటే వేరే పిటిషన్ దాఖలు చేసుకోవచ్చన్నారు. అనంతరం తదుపరి విచారణను జులై 23కి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సర్వోన్నత న్యాయస్థానం గురువారం విచారణ జరిపింది. హెచ్‌సీయూలో 120 ఎకరాల్లో చెట్ల కూల్చివేత విధ్వంసంపై సుప్రీం కోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని మే 15 వరకు పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా కోర్టు విచారణ జరిపింది. హెచ్‌సీయూలో విధ్వంసానికి సంబంధించిన వివరాలన్నింటిని పరిశీలించడానికి ఏప్రిల్ 10న సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ– హెచ్‌సీయూ విధ్వంసాన్ని పరిశీలించింది. అక్కడి విద్యార్థి సంఘాల నాయకుల అభిప్రాయాలు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, రాజకీయ నాయకుల ఒపీనియన్స్ సైతం సేకరించింది. కాగా, అక్కడ జరిగింది విధ్వంసమే.. చెట్లు–, జంతువులకు తీవ్ర నష్టం వాటిల్లిందని నివేదికను ఏప్రిల్ 15న కమిటీ– సుప్రీం కోర్టుకు సమర్పించింది. అదే రోజు ప్రభుత్వం సైతం నివేదిక ఇవ్వాలని సుప్రీం కోర్టు కోరింది. ఇదే సమయంలో మే 15 వరకు మీరు హెచ్‌సీయూ అడవుల్లో కూల్చిన చెట్లను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని కోర్టు ప్రశ్నించింది. గతంలో విచారణ సమయంలోనూ తెలంగాణ ప్రభుత్వం సరైన నివేదిక ఇవ్వాలని.. అలా ఇవ్వకపోతే సీఎస్‌ను జైలుకు పంపాల్సి వస్తుందని హెచ్చరించిన విషయం విధితమే. చెట్లను నాటడానికి ఏ విధమైన పద్ధతులను అనుసరిస్తారో చెప్పాలంటూ సూచించింది. ఈ విషయంలో ప్రభుత్వం, సీఎస్‌ను ఎవరినీ కూడా ఉపేక్షించబోమని హెచ్చరించింది.



# యాదాద్రిని దర్శించుకున్న సుందరాంగులు

## పోచంపల్లిలోనూ ఇక్కత్ చీరలపై మక్కువ

**యాదగిరిగుట్ట, మే 15 :** మిస్‌వరల్డ్ పోటీ కోసం హైదరాబాద్ చేరుకున్న అందగత్తెలు వివిధ ప్రాంతాలను సందర్శిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం సాయంత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్నారు. ఆలయ గెస్ట్‌హౌస్ నుంచి బ్యాటరీ వాహనాల్లో చేరుకున్న సుందరీమణులు అఖండ దీపారాధన మండపంలో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి వెంట ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కుటుంబ సభ్యులు, జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, ఆలయ ఏఈవో భాస్కర్ తదితరులు ఉన్నారు. అక్టోపస్, తెలంగాణ స్పెషల్ పోలీస్, ఆలయ ఎస్పీఎఫ్ సిబ్బంది భద్రతను పర్యవేక్షించారు. టూరిజం విలేజ్‌గా గుర్తింపు తెచ్చుకున్న పోచంపల్లిని ఆఫ్రికా ఖండానికి చెందిన 25 దేశాల మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించారు. వారికి స్థానిక ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఇక్కత్ చీరల ప్రత్యేకత, తయారీ విధానాన్ని విదేశీ అతిథులు పరిశీలించారు. పలువురు భామలు స్వయంగా చీరలను నేసి సంబరపడ్డారు.

# బహుభార్యత్వం దుర్వినియోగాన్ని సహించం

- **ఖురాన్ మేరకు భార్యలను సమానంగా చూసుకోవాలి**
- **అలహాబాద్ హైకోర్టు కీలక తీర్పు**

**లక్నో, మే 15 :** అలహాబాద్ హైకోర్టు కీలక తీర్పును వెలువరించింది. ముస్లిం వ్యక్తి ఎంత మందినైనా పెళ్లి చేసుకోవచ్చని,కానీ దానికి సరైన కారణం ఉండాలన్నది. భార్యలందర్నీ ఆ వ్యక్తి సమానంగా చూసుకోవాలని కోర్టు తన తీర్పులో పేర్కొన్నది. భార్యలందర్నీ సమానంగా చూసుకోలేని పక్షంలో ముస్లిం వ్యక్తి మరో వివాహానికి అర్హుడు కాదని కోర్టు చెప్పింది.జస్టిస్ రుణ్ కుమార్ సింగ్ దేశ్‌వాల్ నేతృత్వంలోని సింగిల్ బెంచ్ ఈ తీర్పునిచ్చింది. బహుభార్యత్వాన్ని ఖురాన్ ఆమోదిస్తుందని, కానీ సరైన కారణం ఉండాలని కోర్టు చెప్పింది. ఖురాన్‌లో ఉన్న ఆ వెసలుబాటును స్వార్థ ప్రయోజనాల కోసం మగవాళ్లు వాడుకుంటున్నట్లు కోర్టు పేర్కొన్నది.షరతు ప్రకారం బహుభార్యత్వం ఆమోదంయోగ్యమని కోర్టు తెలిపింది. మొరాబాద్‌కు చెందిన జిల్లా కోర్టు ఓ పిటీషనర్‌కు సమన్లు జారీ చేసిన కేసులో.. అలహాబాద్ హైకోర్టు ఈ కీలక తీర్పును ఇచ్చింది. మొదటి పెళ్లి గురించి దాచి పెట్టాడని, రిలేషన్‌లో ఉన్న సమయంలో తనను లైంగికంగా వేధించాడని రెండో భార్య తన ఫిర్యాదులో పేర్కొన్నది. ముస్లిం చట్టాల ప్రకారం ఇస్లాంలో కొన్ని సందర్భాల్లో ఒకటి కన్నా ఎక్కువ పెండ్లిళ్లు చేసుకునే సౌలభ్యం ఉన్నట్లు హైకోర్టు తెలిపింది. కానీ దీనికి కొన్ని నిబంధనలు ఉంటాయన్నది. అయితే ఖురాన్ కల్పించిన ఆ పరిమితులను ఉల్లంఘిస్తూ దుర్వినియోగం చేస్తున్నట్లు కోర్టు పేర్కొన్నది. బహుభార్యత్వాన్ని ఖురాన్ ఆమోదించడానికి ఓ కారణం ఉందని, పూర్వం ఓ దశలో చాలా మంది మహిళలు వితంతువులు అయ్యేవారని, పిల్లలు అనాథలయ్యేవారని, అరబ్ దేశాల్లో ఇలాంటి సమస్య ఎక్కువగా ఉండేదని, మదీనాలో ముస్లిం వర్గానికి తీవ్ర నష్టం జరిగిందని, ఆ దశలో బహుభార్యత్వాన్ని ఖురాన్ అంగీకరించిందని, అనాథ పిల్లలను.. వారి తల్లులను రక్షించే ఉద్దేశంతో ఆ ప్రతిపాదన జరిగినట్లు– కోర్టు తన తీర్పులో అభిప్రాయపడింది.

# క్యాన్సర్‌తో మృతిచెందిన కుటుంబానికి బాసట

**హైదరాబాద్, మే 15 :** అల్లారుముద్దుగా పెంచుకున్న పాప ఒక్కసారిగా అనారోగ్యానికి గురైంది. ఆసుపత్రికి తీసుకెళితే బ్లడ్ క్యాన్సర్ అని పరీక్షల్లో తేలింది. పాపను రక్షించుకునేందుకు తల్లిదండ్రులు రూ.లక్షలు వెచ్చించారు. విషయం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి దృష్టికి రావడంతో పాప చికిత్సకు రూ. 8 లక్షలు మంజూరు చేశారు. వ్యాధి ముదరడంతో పాప ప్రాణాలు కోల్పోయింది. ఆమె చికిత్సకు గతంలో చేసిన వ్యయానికి సంబంధించి మరో రూ.7 లక్షలను సీఎంఆర్ఎఫ్ నుంచి విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించడంతో అధికారులు ఆ మొత్తాన్ని విడుదల చేశారు. హైదరాబాద్ ఎల్బీ నగర్‌కు చెందిన రఘు, మంజుల దంపతులకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె వేదవల్లికి (5) 2022లో తీవ్ర జ్వరం రావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు ఆమెకు బ్లడ్ క్యాన్సర్ అని తేల్చారు. పాపను రక్షించుకునేందుకు రెండేళ్ల పాటు తల్లిదండ్రులు పలు ఆసుపత్రుల చుట్టూ తిప్పారు. చికిత్స వ్యయం నానాటికీ భారమవడంతో 2024లో ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో వేదవల్లి చికిత్సకు అవసరమైన రూ.8 లక్షలను మంజూరు చేశారు. చికిత్స అందించినప్పటికీ అప్పటికే వ్యాధి తీవ్రత పెరగడంతో గతేడాది చివరలో వేదవల్లి మరణించింది. ఆమె చికిత్సకు గతంలో ఆ కుటుంబం పెద్ద మొత్తంలో ఖర్చు చేసింది. దీంతో ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు రూ.7 లక్షలు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశం మేరకు మంజూరు చేసిన రూ.7 లక్షల చెక్కును సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు వేదవల్లి తండ్రి రఘుకు గురువారం సచివాలయంలో అందజేశారు.

# నాంపల్లి వద్ద రౌడీషీటర్ దారుణ హత్య

**హైదరాబాద్, మే 15:** నగరంలోని నాంపల్లిలో దారుణం చోటు–చేసుకుంది. ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి వద్ద రౌడీషీటర్ హత్యకు గురయ్యాడు. వివరాల్లోకి వెళితే.. చాంద్రాయణగుట్టకు చెందిన అయాన్ ఖురేషీ ఓ కేసు నిమిత్తం నాంపల్లి కోర్టుకు వచ్చాడు. అనంతరం తిరిగి వెళ్తుండగా ఐదుగురు దుండగులు ఆయన్ను వెంబడించారు. క్యాన్సర్ ఆస్పత్రి వద్ద తొలుత బ్యాట్‌తో దాడి చేశారు. అనంతరం కత్తులతో గొంతు కోసి పొట్టలో పొడిచి చంపారు. హత్యకు ఉపయోగించిన బ్యాట్, కత్తులను ఘటనాస్థలంలోనే వదిలి పరారయ్యారు. సమాచారం అందుకున్న నాంపల్లి పోలీసులు.. ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన ఒక్కసారిగా కలకలం రేపింది. స్థానికులు బయాందోళనలకు గురయ్యారు.





# అన్నదాతలను గాలికొదిలి అందాల భామల వెంట

## రాష్ట్ర ప్రభుత్వం తీరుపై బూర నర్సయ్య గౌడ్ ఆగ్రహం

**హైదరాబాద్, రోమింగ్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలను గాలికొదిలేసి, అందాల పోటీలతో, అందాల భామల వెంటపడుతోందని బిజెపి జాతీయ నాయకులు, భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ అన్నారు. హైదరాబాదులో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అందాల పోటీలకు బిజెపి వ్యతిరేకం కాదన్నారు. చాలా దేశాల్లో, రాష్ట్రాల్లో అందాల పోటీలు జరుగుతుంటాయి, అయితే అక్కడున్న ముఖ్యమంత్రులు లేదా ప్రధాని ఆ పోటీల్లో పాల్గొనరు, కేవలం టూరిజం పరంగా మద్దతు తెలుపుతారని తెలిపారు. కానీ తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్నదాతలను వదిలేసి, అందాల భామల పోటీలను నిర్వహిస్తోందన్నారు. కాని రాష్ట్రంలో రైతులను గాలి, ఎండ, వర్షాలకు ముప్పుపెట్టిందన్నారు. రైతుల పట్ల వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని బిజెపి తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఇప్పటికైనా రైతులు కష్టపడి పండించిన పంటలను వెంటనే కొనాలని బీజేపి డిమాండ్ చేసారు. రాష్ట్రంలో చాలా చోట్ల నెలల కొద్దీ, వారాల కొద్దీ ధాన్యం కుప్పలు, వర్షాలు, ఐకేపీ సెంటర్లలో రైతుల తిప్పలు, మరణాలు జరుగుతున్నాయనీ తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి చెప్పిన వివరాల ప్రకారం... రబీలో 80 లక్షల ఎకరాల్లో పంట పండింది, అందులో 60 లక్షల ఎకరాల్లో వరి పండిందనీ అన్నారు. ఇప్పటివరకు 43 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారనీ బూర అన్నారు. 60 లక్షల ఎకరాలకు సగటుగా 2.17 మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందన్నారు. అందువల్ల రబీ పంట ద్వారా తెలంగాణలో 1 కోటి 30 లక్షల 20 వేల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి జరిగిందనీ తెలిపారు. ప్రభుత్వం సేకరించిన ధాన్యం కేవలం 43 లక్షల మెట్రిక్ టన్నులే, ఇంకా 87 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందనీ లెక్కలు చెప్పారు. రైతుల ధాన్యం అకాల వర్షాలు, ఎండకు ముంచెత్తి, టార్పాలిన్లు, కాంటాలు లేక రైతులు తీవ్రమైన అవస్థలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో ఒక్క రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడదు, మొత్తం కేంద్ర ప్రభుత్వం పర్యవేక్షిస్తుందన్నారు. కనీస మద్దతు ధర, మండీ హమాలీ ఛార్జీలు, ట్రాన్స్ పోర్టేషన్, ఐకేపీ సెంటర్లు, రైతు సంఘాలు, మార్కెట్ యార్డులు, గోడౌన్ల ఛార్జీలు, అధికారుల ఛార్జీలు, వడ్ల బస్తాలు, గన్నీ బ్యాగులు వంటి ఖర్చులు కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని చెప్పారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కేవలం దళారి వంటిదన్నారు. రైతు భరోసా ఇంకా ఇవ్వలేదు, 4 ఎకరాలకు పైగా పంట పండించిన రైతులకు రైతు భరోసా లేదు. బోనస్ విషయం కూడా బోగస్ అయింది... ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతుల పంటను కొనుగోలు చేసి, మిల్లులకు తరలించాలని బీజేపి డిమాండ్ చేస్తోంది



### యుద్ధం చేయకుండానే యుద్ధం గెలవడం

యుద్ధం చేయకుండానే యుద్ధం గెలవడం అన్నది కౌటిల్యుడు అర్థశాస్త్రంలో చెప్పిన ఒక మహత్తర సిద్ధాంతమని గుర్తు చేశారు. ప్రధాని మోదీ కూడా అదే విధంగా పాకిస్థాన్, చైనా పై ఇండైరెక్ట్ యుద్ధం సాగించారన్నారు. ఆపరేషన్ సిందూర్: ఇది సీజ్ ఫైర్ కాదు, "పాస్ ఇన్ ద ఫైర్" ఆపరేషన్ అని కొనియాడారు. భారత సైన్యం ద్వారా పాకిస్థాన్, చైనా పై ఘన గుణపాఠం చెప్పడం జరిగిందన్నారు. ఖర్చు: భారత్ రూ. 11,000 కోట్లు, పాకిస్థాన్ నష్టం రూ. 32,000 కోట్లు (రూ. లక్షకోట్ల రూపాయల నష్టం).

పాకిస్థాన్ టెర్రర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ పూర్తిగా నాశనమైంది. ఆపరేషన్ సిందూర్‌తో Made in India డిఫెన్స్ సామర్థ్యం, భారతీయ డిఫెన్స్ ఎక్విప్మెంట్ పై వివిధ దేశాలకు మరింత నమ్మకం పెరిగింది. భారత్ అమెరికా, రష్యా, ఫ్రాన్స్, చైనా తర్వాత ఐదు ప్రధాన డిఫెన్స్ ఎక్స్పోర్టర్ దేశాలలో ఒకటైంది. 2013లో భారతదేశం రూ. 600 కోట్లు ఎగుమతి చేస్తుండగా, ఇప్పుడు రూ. 25,000 కోట్లు. భారతదేశంలో 2014కి ముందు 1,500 మంది ఉగ్రదాడుల్లో మ-రణించారు. 2014 తర్వాత మోదీ గారి నాయకత్వంలో ఉగ్రవాద ఘటనలు తగ్గాయి. 2014కి ముందు జమ్ము కశ్మీర్ లో 25,000 మంది మరణించగా, 2014 తర్వాత 1,400 మంది మాత్రమే. ఆపరేషన్ సిందూర్ ద్వారా 100కు పైగా టెర్రరిస్టులు, 50కు పైగా పాక్ సైనికులు చనిపోయారు. పాకిస్థాన్ కేవలం 23 నిమిషాల లోనే కాళ్ల బేరానికి వచ్చింది. పాకిస్థాన్ అగ్రికల్చర్, ఇండస్ట్రీస్ పూర్తిగా ఇండస్ నదులపై ఆధారపడి ఉన్నాయి. భారత ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల పాకిస్థాన్ కు రూ.10,000 కోట్లకు పైగా క్రాప్ డ్యామేజ్ తగిలింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో 3 సంవత్సరాల్లో రష్యాకు రూ.1,45,00,000 కోట్లు ఖర్చు అయితే, భారత్-పాక్ మధ్య నెల యుద్ధం రూ. 8,00,000 కోట్లు. భారతదేశం ఇండస్ నదులని ఉపయోగించి 35,000 మెగావాట్ల హైడ్రో ఎలక్ట్రిసిటీ ఉత్పత్తి చేయవచ్చు. జమ్ము కశ్మీర్, పంజాబ్, హర్యానా, గుజరాత్ రాష్ట్రాలకు అదనంగా నీటిని మళ్లించవచ్చు. పాకిస్థాన్ ను నీటికి గాలిచేసి ఎడారి చేయవచ్చు. ప్రధాని మోదీ గారి నాయకత్వం..... యుద్ధం ఆవేశంతో కాదు, ఆలోచనతో, చాణక్య నీతితో చేశారు. అందుకే, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు పాకిస్థాన్ దొంగదెబ్బకు .. దెబ్బకొట్టి చాణక్య నీతితో భారత్ ను గెలిపించారు. మన జవాన్లకు మద్దతుగా, వారి త్యాగాలను గౌరవించుకునేలా... త్రివిధ దళాలకు సెల్యూట్ చేస్తూ మే 17న శనివారం సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద 'మనం సైతం దేశం కోసం' తిరంగా ర్యాలీ నిర్వహించబోతున్నాం. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు, కులాలు, మతాలకు అతీతంగా పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాం. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు అనేక రకాల హామీలిచ్చి అధికారం లోకి వచ్చాక ఉద్యోగులకు ఇచ్చిన హామీలను విస్మరించింది. ఉద్యోగులకు చట్టబద్ధంగా రావాల్సిన డీఏలు, జీపీఎఫ్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అడిగితే బ్లాక్మెయిల్ చేస్తున్నట్టు ప్రవర్తిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేతగాకపోతే వెంటనే దిగిపోవాలి. పవర్ కావాలి.. పైసలు అవినీతి ద్వారా సంపాదించాలి. కాని ఉద్యోగులను చూసుకు నే బాధ్యత మాత్రం మర్చిపోతోంది. లేదంటే కేంద్ర ప్రభుత్వాన్ని చూసుకోమని చెప్పడం సిగ్గుచేటు. ఉద్యోగులను చూసుకోవడంలో, వారి హక్కులను రక్షించడంలో బాధ్యతను మర్చిపోతున్నారు. తమ ప్రభుత్వ పరిధిలో సమస్యలు ఎదురైనా కేంద్ర ప్రభుత్వాన్ని మదతు ఇవ్వమని అడగడం సిగ్గుచేటు వ్యవహారం. మోసపూరితమైన ప్రభుత్వం ఏదో అనేదానిపై ఫైవ్ స్టార్ రేటింగ్ ఇస్తే, తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి వందశాతం ఫైవ్ స్టార్ రేటింగ్ వస్తుంది. కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీకి బదులు అసదుద్దీన్ ఓవైసీని ప్రెసిడెంట్ చేసుకుంటే... అంతోఇంతో పాలిటిక్స్, జాతీయవాదం, దేశభక్తి విషయంలో భావసారూప్యత కాంగ్రెస్ తెలియవస్తుంది.

# గుట్టలో విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులు ప్రారంభం

### విద్యార్థులు ఉపయోగించుకోవాలని డీఈఓ పిలుపు





యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్టలో ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులను జిల్లా శాఖాధికారి కే. సత్యనారాయణ మరియు మండల విద్యాధికారి కే శరత్ యామిని గారి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా శాఖాధికారి మాట్లాడుతూ ఇట్టి శిక్షణ 15 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని శిక్షణ శిబిరంలో యోగా, స్పోకెన్ ఇంగ్లీష్, లైఫ్ స్కిల్స్, ఇండోర్ గేమ్స్ (క్యారమ్, చెస్), డ్రాయింగ్ లాంటి తదితర అంశాలపై శిక్షణ ఉంటుందని అన్నారు. విద్యార్థులు చదువు తో ఆటలు, డ్రాయింగ్, కరాటే లాంటి కళలు




నేర్చుకోవాలని సూచించారు. అలాగే పిల్లలతో కలిసి క్యారం మరియు చెస్ ఆటలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ HM యం. మల్లికార్జున్, హైస్కూల్ ప్రధానోపాధ్యా యులు ఎస్ నారాయణ,కే శ్రీనివాస్ రెడ్డి, సబిరాబేగం, శంకరయ్య, శ్రవణ్ కుమార్, కరుణాకర్, అర్జున్, MRC సిబ్బంది D. భాస్కర్, M, రమాదేవి,CRP లు G బిక్షపతి, రమేష్, సంగీత, సంజీవ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# స్టార్ చిల్డ్రన్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ కు దక్కిన ఘన సత్కారం

### కృషి ఎప్పుడు వృధా కాదు....

### కరస్పాండెంట్ జి భాస్కరరావు

**పాల్వంచ, రోమింగ్ న్యూస్:** స్థానిక మార్కెట్ ఏరియాలో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ విద్యార్థులు షేక్ నుస్రత్ జి. నవ్య స్నేహిత ఇ. కార్తీక్ కుమార్ ఈ సంవత్సరం ప్రకటించిన ఎస్ ఎస్ సి ఫలితాలలో అద్భుత ప్రతిభను కనబరిచారు. సామాన్య కుటుంబం నుండి వచ్చిన ఈ విద్యార్థుల అద్భుత ప్రతిభకు స్పందించి దేశంలో ఫ్యాషన్ బ్రాండ్ రంగంలో అగ్రగామిగా నిలిచిన రిలయన్స్ ట్రెండ్స్ సంస్థ, స్థానిక శాఖ మేనేజర్ రవి రాజ్ స్టోర్ మేనేజర్ జి రవీంద్రబాబు బుధవారం సాయంత్రం వీరిని బహుమతులు, ప్రత్యేక మెడల్స్ తో ఘనంగా సత్కరించి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జి భాస్కరరావు మాట్లాడుతూ సామాన్య కుటుంబీకులైన ఈ విద్యార్థులు చదువు ఎడల కనబరిచిన నిరంతర కృషి అంకిత భావం పట్టుదలను గుర్తించి స్పందించిన సంస్థ యాజమాన్యమునకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు. కృషి





ఎప్పుడూ వృధా కాదు అనే నానుడికి ప్రతిభావంతులైన తమ విద్యార్థులకు దక్కిన

ఈ గౌరవం నిదర్శనమని ఇది వారు మరెన్నో విజయాలు సాధించుటకు తోడ్పడుతుందని, ఇలాంటి ఎంతో మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని కొనియాడారు. అనంతరం శాఖ సిబ్బంది కరస్పాండెంట్ ను ఘనంగా సన్మానించి విద్యా సేవారంగంలో తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు శ్రీమతి మహేశ్వరి శ్రీమతి ప్రశాంతి విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ఇంటి నెంబర్లు ఇవ్వరా?

### అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ జనగామలో సిపిఎం ధర్నా



జనగామ, మే 15: (రోమింగ్ న్యూస్) జనగామ జిల్లా కేంద్రంలో ఇందిరమ్మ లకు ఇంటి నెంబర్లు ఇచ్చి కనీస సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న తీరు పట్ల లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జనగామ పట్టణంలో మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారులు నిర్మించుకున్న ఇంటికి నెంబర్లు వేసి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జనగామ తాసిల్దార్ కార్యాలయం ముందు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఎం జనగాం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనక రెడ్డి హాజరై మాట్లాడుతూ గత సంవత్సర కాలం నుండి మున్సిపల్ కమిషనర్ ఇంటి నెంబర్లు వేయకుండా నిర్లక్ష్యంగా కాలయాపన చేస్తూ అడిగినప్పుడల్లా కమిషనర్, తాసిల్దార్ ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ వాయిదా వేస్తూ అమాయకులైన పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు అని అన్నారు. 2012- 2013 సంవత్సరం నాటి ప్రభుత్వం జనగామ పట్టణంలో నీడలేని నిరుపేదలకు 114 మందికి ఇండ్ల స్థలాలు ఇచ్చి పట్టాలు ఇవ్వడం జరిగింది. పట్టాలు ఇచ్చిన వారికి లోన్లు ఇవ్వకపోవడంతో ఇటీవల కాలంలో పేదలు తమ సొంత డబ్బుతో ఇంటి నిర్మాణం చేసుకున్నారు. అక్కడ ఉండటానికి కరెంటు సౌకర్యం కానీ మంచినీటి సౌకర్యం రోడ్లు లేక ఉండలేని పరిస్థితి ఉంది. అక్కడ ఉండటానికి మున్సిపాలిటీ డిపార్టుమెం టును ఇంటికి నెంబర్లు వేయమని కోరగా అట్టి భూమి శామీర్పేట గ్రామ పరిధిలో ఉన్నదని రెవెన్యూ డిపార్ట్మెంట్ అండర్ టేకింగ్ కింద మున్సిపాలిటీ చేసుకొ ని పట్టాలు ఇవ్వమని అడిగితే ఒకరి మీద ఒకరు చెప్తూ అధికారులు పేద ప్రజలను నిర్లక్ష్యం చేస్తూ కాలయాపన చేస్తున్నారని వారు పేర్కొన్నారు . 2003లో టిఆర్ఎస్ ప్రభుత్వం అర్బన్ డబల్ బెడ్ రూమ్ స్కీం కింద 54 ఇండ్లు నిర్మాణం మొదలుపెట్టి 144 డబల్ బెడ్ రూములు జి ప్లస్ టు కింద నిర్మాణం మొదలుపెట్టారు. 2003 ఆగస్టు అదే భూమిలో అండర్ టేకింగ్ చేసుకున్నాము అని చెప్పి తిరిగి మళ్ళీ లేఔట్ చేసి తిరిగి ప్లాట్లు, నెంబర్లు జనగామ ఆర్డిఓ తహ సిల్దార్ సమక్షంలో డ్రా తీసి ప్లాట్లు గ్రామసభలో ఇవ్వడం జరిగింది. వాటిలో ఇండ్లు నిర్మించుకొని పేదలు ఉంటున్నారని, వాటికి ఇంటి నెంబర్లు వేయమని పదేపదే విజ్ఞప్తి చేసినప్పటికీ పేదల మాటలను పట్టించుకోవడంలేదని అన్నారు. 8 సంవత్సరాల కాలంలో 17 మంది సంత ఇంటి కల నెరవేరక ముందే చనిపోవడం జరిగిందని ఇప్పటికైనా స్థానిక జనగామ తాసిల్దార్, మున్సిపల్ కమిషనర్ లు కలిసి ఇంటి నెంబర్లు కేటాయించాలని లేకపోతే జనగామ తాసిల్దార్ కార్యాలయం మున్సిపాలిటీ కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధంగా ఉన్నారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, జిల్లా కమిటీ సభ్యులు పోతుకునూరి ఉపేందర్, ఎండి అజారుద్దీన్, భూక్య చందు నాయక్, బిట్ల గణేష్ మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారుల అధ్యక్షులు కళ్యాణం లింగం, పాముకుంట్ల చందు, పగిడిపల్లి బాలమణి, బండ సౌందర్య, రమావత్ నిత్య నాయక్, ఎండి గౌసియా, ముసపట్ల జయ, ఎర్ర రజిత, ఎండి నాజియా, అంజమ్మ, భూనాద్రి, వెంకటేష్, కచ్చ గళ్ళ వెంకటేష్ చిలివేరి ఉపేందర్ మాదాసి సుధాకర్ వెంగల్ దాస్ కుమార్, ఆర్య సంతోష పాల్గొన్నారు

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం
16 మే
2025



# నారసింహుడి సన్నిధిలో మిస్ వరల్డ్ కంటెస్టెంట్ల సందడి

## స్వామివారిని దర్శించుకుని ఆలయ శిల్పాలను తిలకించిన ప్రపంచ సుందరీమణులు





యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందడి చేశారు. స్వామివారిని దర్శించుకుని ఆలయ పరిసరాలను సందర్శించి, శిల్పకళను తిలకించి తరించారు. హైదరాబాద్ నుండి యాదగిరిగుట్ట ఆలయానికి వచ్చిన ప్రపంచ సుందరీమణులకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి స్వాగతం పలికారు. సాయంత్రం 5 గంటలకు కొండపైకి చేరుకున్న అందాల బామలు.. టెంపుల్ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన స్క్రీన్ లో ఆలయ పునర్నిర్మాణం, ఆలయ చరిత్రకు సంబంధించిన ఏవీ తిలకించారు. అనంతరం ఆలయానికి చెందిన బ్యాటరీ వాహనాల్లో ప్రధానాలయ ప్రాంగణానికి చేరుకుని అఖండజ్యోతి వద్ద దీపారాధనలో పాల్గొన్నారు. అనంతరం ప్రధానాలయ తూర్పు దిశలో బ్రహ్మోత్సవ మండపం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక డయాస్ పై ఫొటోషూట్ లో పాల్గొన్నారు. తర్వాత తూర్పు రాజగోపురం నుండి త్రితల గోపురం మీదుగా ఆలయంలోకి వెళ్లారు. క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రధానాలయ ముఖ మంటపానికి చేరుకున్న అందాల తారలకు ఆలయ అర్చకులు ఆలయ సంప్రదాయ రీతిలో స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడికి ఎదురుగా ఉన్న స్వర్ణ ధ్వజస్తంభానికి మొక్కి గర్భాలయంలోకి వెళ్లారు. గర్భగుడిలో స్వయంభూ నారసింహుడిని దర్శించుకున్న అనంతరం ముఖ మంటపంలో అర్చకులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం పూర్తిగా కృష్ణశిలతో నిర్మితమైన సప్తగోపుర ప్రధానాలయ సముదాయం, అష్టభుజి ప్రాకార మండపాలు, మాడవీధుల్లో ఆలయ ప్రాకారాలపై చెక్కబడిన శిల్పాల అందాలను అందాలబామలు తిలకించారు. అనంతరం బ్యాటరీ వాహనాల్లో గెస్ట్ హౌస్ కు వెళ్లి బస్సుల్లో తిరిగి హైదరాబాద్ వెళ్లిపోయారు.







### యాదగిరిగుట్టలో రెండున్నర గంటలు గడిపిన మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు

**సాయంత్రం 5 నుండి రాత్రి 7:17 గంటల వరకు సుందరీమణుల సందడి**

**సంప్రదాయ చీరకట్టులో అలరించిన వరల్డ్ బ్యూటీస్**

**ఆలయ శిల్పసంపదకు బ్యూటీస్ ఫిదా**

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: ఆధ్యాత్మిక పర్యటనలో భాగంగా గురువారం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవస్థానానికి వచ్చిన కరేబియన్ దేశాలకు చెందిన తొమ్మిది మంది మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు.. దాదాపుగా రెండున్నర గంటల పాటు సందడి చేశారు. సంప్రదాయ చీరకట్టులో అందాల బామలు ఆకట్టుకున్నారు. కృష్ణశిలతో పునర్నిర్మితమైన ప్రధానాలయ సప్తగోపుర సముదాయంపై చెక్కిన శిల్పాలు, శిల్పకళ, శిల్పసంపదకు వరల్డ్ బ్యూటీస్ ఫిదా అయ్యారు. మాడవీధులు, ఆలయ ప్రాకారాలపై చెక్కబడిన శిల్పాలకు ముగ్ధులై ఫొటోలు, సెల్ఫీలు దిగారు. హైదరాబాద్ నుండి ప్రత్యేక బస్సుల్లో సాయంత్రం 5 గంటలకు యాదగిరి ఆలయానికి వచ్చిన ప్రపంచ సుందరీమణులు రాత్రి 7:17 గంటల వరకు గడిపారు. ప్రధానాలయ ప్రాంగణంలో అఖండజ్యోతికి పూజలు చేసి, ఫొటోషూట్ లో పాల్గొని గర్భగుడిలో స్వయంభూ నారసింహుడిని దర్శించుకున్నారు. కృష్ణశిలతో నిర్మితమైన ప్రధానాలయ సప్తగోపుర సముదాయం, మాడవీధుల్లో ఆలయ ప్రాకారాలపై చెక్కబడిన సింహం ఆకృతిలో ఉన్న యాలీపిల్లర్లు, శిల్పాల అందాలను అందాల బామలు తిలకించి కళాకారులతో కలిసి కోలాట నృత్యాలు చేశారు. రాత్రి 7:17 గంటలకు టూరిజం శాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల్లో హైదరాబాద్ తిరిగి వెళ్లిపోయారు.

**మధ్యాహ్నం 3 గంటల నుండి దర్శనాలు బంద్**

యాదగిరిగుట్టలో వరల్డ్ బ్యూటీస్ పర్యటన సందర్భంగా మధ్యాహ్నం 3 గంటల నుండి దర్శనాల నిలిపివేశారు. ప్రపంచ సుందరీమణులు స్వామివారిని దర్శించుకుని బయటకు వెళ్లాక సాయంత్రం 6:40 గంటలకు దర్శనాలను పునరుద్ధరించారు. అదేవిధంగా మిస్ వరల్డ్ కంటెస్టెంట్ల పర్యటన సందర్భంగా ప్రతిరోజు సాయంత్రం నిర్వహించే బ్రేక్ దర్శనాలు, జోడు సేవలు తాత్కాలికంగా రద్దు చేశారు. శుక్రవారం నుండి తిరిగి యథాతథంగా బ్రేక్ దర్శనాలు, జోడు సేవలు కొనసాగనున్నాయి.











### సుందరీమణుల పర్యటన సాగిందిలా..

- సాయంత్రం 5 గంటలకు.. యాదగిరికొండ పైకి చేరుకున్నారు
- సాయంత్రం 5:15 నుండి 5:30 వరకు.. ఆలయ పునర్నిర్మాణం, ఆలయ చరిత్ర, విశిష్టతపై ఏవీ తిలకించారు
- సాయంత్రం 5:48 గంటలకు.. బ్యాటరీ వాహనంలో ప్రధానాలయ ప్రాంగణానికి చేరిక
- సాయంత్రం 5:49 నుండి 5:53 గంటల వరకు.. అఖండజ్యోతి వద్ద దీపారాధన
- సాయంత్రం 5:57 నుండి 6.01 వరకు.. తూర్పు దిశలో బ్రహ్మోత్సవ మండపం వద్ద ఫొటోషూట్
- సాయంత్రం 6:04 గంటలకు.. తూర్పు రాజగోపురం నుండి ఆలయంలో ప్రవేశం
- సాయంత్రం 6:08 గంటలకు.. క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామి దర్శనం
- సాయంత్రం 6:11 గంటలకు.. స్వర్ణ ధ్వజస్తంభానికి పూజలు
- సాయంత్రం 6:14 నుండి 6:24 గంటల వరకు.. గర్భగుడిలో స్వయంభూ నారసింహుడి దర్శనం
- సాయంత్రం 6:27 నుండి 6:33 గంటల వరకు.. ప్రధానాలయ ముఖ మంటపంలో అర్చకుల వేదాశీర్వచనం
- సాయంత్రం 6:36 నుండి 6:41 గంటల వరకు.. అంతర మాడవీధుల్లో యాలీపిల్లర్లు, శిల్పకళ, శిల్పాల అందాలను తిలకించారు, ఫొటోషూట్
- సాయంత్రం 6:56 గంటలకు.. బ్యాటరీ వాహనాల్లో గెస్ట్ హౌస్ కు పయనం
- రాత్రి 7:17 గంటలకు టూరిజం బస్సుల్లో హైదరాబాద్ తిరుగు ప్రయాణం

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం
16 మే 2025



# తక్షణమే బకాయిలు చెల్లించండి

- రూ.8 వేల కోట్ల ఫీజులు బకాయిలు
- సీఎంకు బండి సంజయ్ లేఖ
- హుస్నాబాద్, సిరిసిల్లలో సైనిక్‌స్కూల్
- రాజ్‌నాథ్‌సింగ్‌తో చర్చించా: బండి

**హైదరాబాద్, మే 15:** తక్షణమే ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన లేఖ రాశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రూ. 8వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేటు- కళాశాలలు దిక్కుతోచని స్థితిలో ఉన్నాయి. ఇప్పటికే అనేక డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలలు మూతపడ్డాయి. కొన్ని కాలేజీలు ఫీజులు చెల్లించనిదే విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వట్లేదు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని లేఖలో పేర్కొన్నారు. ఈ మేరకు బండి సంజయ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను ప్రభుత్వమే విస్మరించిందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కారణంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ. 8,000 కోట్ల ఫీజు బకాయిలు పేరుకుపోయాయని ఆయన లేఖలో పేర్కొన్నారు. బండి సంజయ్ పేర్కొన్న వివరాల ప్రకారం, ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు.



అధ్యాపకులకు జీతాలు, సిబ్బందికి భత్యాలు, కాలేజీల నిర్వహణ ఖర్చులు కూడా భరించలేని స్థితిలో ఉన్నాయని, అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలలు మూతపడటం ప్రారంభించాయని బండి సంజయ్ హెచ్చరించారు. విద్యార్థులకు ఫీజులు చెల్లించనిదే సర్టిఫికెట్లు- ఇవ్వడం లేదని, దీంతో విద్యార్థులు, కళాశాల యాజమాన్యాల మధ్య వాగ్వాదాలు తీవ్రమై పోలీస్ స్టేషన్ల దాకా కేసులు వెళ్లుతున్నాయని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా ఫీజు బకాయిలను వన్ టైం సెటిల్ మెంట్ చేయాలని ఒకసారి, మరోసారి 12 వాయిదాల్లో చెల్లిస్తామని ముఖ్యమంత్రి మాట ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు ఆ మాటలను విస్మరించడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. ఈ విద్యా సంవత్సరం నుండే బకాయిలను నిర్ణీత వ్యవధిలో చెల్లిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. బండి సంజయ్ ప్రభుత్వానికి హితవు పలుకుతూ, విద్యార్థుల భవిష్యత్తును, కళాశాలల మనుగడను దృష్టిలో పెట్టు-కుని తక్షణమే బకాయిల చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యారంగంపై ప్రభుత్వం చూపుతున్న అలసత్వం లక్షలాది మంది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మానసిక క్షోభ కలిగిస్తోందని తీవ్రంగా విమర్శించారు.

### హుస్నాబాద్,సిరిసిల్ల జిల్లాలో సైనిక్ స్కూల్

సైనిక్ స్కూల్ వివాదంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. హుస్నాబాద్,సిరిసిల్ల జిల్లాలో సైనిక్ స్కూల్ కోసం గత నెల 15న కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలిశానని వివరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సైనిక్ స్కూల్ ఏర్పాటు- కోసం వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారన్నారు. తన విజ్ఞప్తికి రాజ్‌నాథ్ సానుకూలంగా స్పందించడం సంతోషంగా ఉందన్నారు. దీనిపై రాజకీయం చేయడం తగదని బండి హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి సహకరించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వమైనా కలిసిరావాలని కోరుతున్నామన్నారు.

# అణగారిన వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత

- ఆ భయంతోనే కులగణనకు మోడీ అంగీకారం
- బిహార్ పర్యటనలో రాహుల్ విమర్శలు

**పాట్నా, మే 15:** దేశంలో అణగారిన వర్గాల నుంచి వ్యతిరేకత ఎదురవుతుందనే భయంతోనే ప్రధాని మోదీ కులగణనకు అంగీకరించారని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు. వెనుకబడిన వర్గాల తరఫున పోరాడుతున్న ప్రతిపక్షానికి ప్రధాని భయపడ్డారని అన్నారు. బిహార్‌లోని దర్భంగాలో నిర్వహించిన సమావేశంలో మిథిలా యూనివర్సిటీ- విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కేవలం 5శాతం మంది ప్రజల ప్రయోజనాల కోసమే మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దళితులు, ఓబీసీలు, ఆదివాసీలకు ఈ ప్రభుత్వంలో స్థానం లేదని, కార్పొరేట్ వ్యక్తులకే మోదీ గవర్నమెంట్ వత్తాసు పలుకుతోందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో చేపట్టిన విధంగా దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని, ప్రైవేటు- కళాశాలలు, యూనివర్సిటీల్లో రిజర్వేషన్లు కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కోసం కేటాయించిన నిధులను విడుదల చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ప్రభుత్వం మెడలు వంచైనా వీటిని సాకారం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. తాను ఇక్కడికి రాకుండా అడ్డుకునేందుకు స్థానిక నేతలు, అధికారులు ఎంతో ప్రయత్నించారని అన్నారు. అన్ని అడ్డంకుల్నీ అధిగమించి వచ్చానని చెప్పారు. ఈ ఏడాది చివర్లో బిహార్ శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇప్పటి నుంచే ఎన్నికల వ్యూహాలను అమలు చేస్తోంది. అందులో భాగంగానే బిహార్‌లో యువతతో మమేకమయ్యేందుకు తలపెట్టిన 'శిక్షా న్యాయ్ సంవాద్' కార్యక్రమాన్ని రాహుల్ గాంధీ




ప్రారంభించారు. ఈ సందర్భంగా మిథిలా యూనివర్సిటీ- ప్రాంగణంలో ఏర్పాటు- చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశాన్ని అడ్డుకునేందుకు అధికారపార్టీ నాయకులు, అధికారులు ఎంతో ప్రయత్నించారు. యూనివర్సిటీ- గేటు- బయటే నా కారును నిలిపివేశారు. అయినా, నేను వెనకడుగు వేయలేదు. నడుచుకుంటూ సభా వేదిక మీదికి చేరుకున్నాను. బిహార్ ప్రభుత్వం నన్ను ఎందుకు ఆపలేకపోయిందో తెలుసా? మీ అందరి అభిమానమే నన్ను ముందుకు నడిపించింది. ఇదే శక్తి నరేంద్ర మోదీని గద్దె దించుతుంది. ప్రతిపక్షాల డిమాండ్ మేరకే కులగణను మోదీ అంగీకరించారు. ఈ విషయం దేశ ప్రజలందరికీ తెలుసని రాహుల్ అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కాకుండా...అంబానీ, అదానీల కోసమే పని చేస్తోందని రాహుల్ విమర్శించారు.



## అతివల రామప్ప పర్యటనపైనా
# రాజకీయమా

### కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్న బీఆర్ఎస్ నేతలు

### సబితమ్మకు ఇప్పుడు తెలంగాణ గుర్తుకు వచ్చిందా: మంత్రి సీతక్క

**ములుగు, మే 15:** మిస్ వరల్డ్ కంటేస్టెంట్ల ములుగు, రామప్ప దేవాలయ పర్యటనను వివాదాస్పదం చేస్తున్నారని బీఆర్ఎస్‌పై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వార్థ రాజకీయాల కోసం ప్రతి అంశాన్నీ వక్రీకరించడం బీఆర్ఎస్‌కు పరిపాటిగా మారిందని అంటూ ఫైర్ అయ్యారు. ప్రతి చిన్న విషయానికి తెలంగాణ సెంటిమెంటును రుద్ది తెలంగాణ ప్రతిష్టను దిగజార్చవద్దని మంత్రి సీతక్క హెచ్చరించారు. ఈ సందర్భంగా నిన్న మిస్ వరల్డ్ కాంటెస్ట్స్ వరంగల్ వేయి స్తంభాల గుడి, రామప్ప గుడి వద్ద హెరిటేజ్ వాక్ పర్యటన ఏర్పాట్లు- చేసిన ఉన్నతాధికారులకు మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు. హెరిటేజ్ వాక్ సక్సస్ కావడంతో బీఆర్ఎస్ నేతలు కళ్లలో నిప్పులు పోసుకున్నారని, కోడిగుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తున్నారని సె-టైర్లు వేశారు. ఇవంకా ట్రంప్ వచ్చినప్పుడు తోక పట్టుకొని తిరిగిన నాయకుడు.. ఎలాంటి సంస్కృతి సంప్రదాయాలు పాటించారో అందరికీ తెలుసన్నారు. గుళ్లలోకి కాళ్ళు కడుక్కొని వెళ్ళడం గిరిజన సంప్రదాయం.. అదే అక్కడ పాటించారు. అందులో ఒక ఈవెంట్ మేనేజ్మెంట్ అమ్మాయి కాళ్ళకు నీళ్ళు పోసింది. దానిని పట్టు-కొని తెలంగాణ ప్రభుత్వం చేసిందని బద్నాం చేస్తున్నారని, నిస్సిగ్గుగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ ప్రభుత్వం కాళ్ళు కడిగితే అందరి కాళ్ళు కడిగించాలి కదా..? దానిని ప్రభుత్వానికి అంటగట్టడం సిగ్గు అనిపించడం లేదా? కవితమ్మ కాళ్ళ దగ్గర కలెక్టర్‌ను కూర్చోబెట్టినప్పుడు.. కేసీఆర్ కలెక్టర్లతో కాళ్ళు మొక్కించుకోవడం మీ దురహంకారం కదా.. దానికి వ్యతిరేకంగానే కదా ప్రజలు మిమ్మల్ని పక్కన పెట్టారు. తెలంగాణ ఆత్మగౌరవం గురించి మాట్లాడే అర్హత మీకుందా..? అంటూ నిప్పులు చెరిగారు. ఈమధ్య సబితా ఇంద్ర రెడ్డి ములుగు మీద పచ్చి అబద్ధాలు చెబుతున్నారని, ఆమె మంత్రిగా ఉన్నప్పుడు ఏం మానవత్వం చూపిందో తెలుసని.. అబద్ధాలు కాకుండా వాస్తవాలు మాట్లాడితే బాగుంటు-ందని సూచించారు. అబద్ధాలకు అంబాసిడర్ గా సబితమ్మ మారకూడదన్నారు. అధికారం పోయాక.. ప్రజలు, ఆత్మగౌరవం మీకు గుర్తుకు వచ్చిందా..? అని ప్రశ్నించారు.

## ఉగ్రవాదాన్ని శాశ్వతంగా
# నిలిపివేయాల్సిందే

### అప్పుడే సింధూజలాల గురించి ఆలోచిస్తాం

### విదేశాంగ మంత్రి జైశంకర్ స్పష్టీకరణ



**న్యూఢిల్లీ, మే 15 :** ఆపరేషన్ సిందూర్ తర్వాత, భారత్‌కు అంతర్జాతీయ సమాజం నుంచి మంచి మద్దతు లభిస్తుందని భారత విదేశాంగమంత్రి ఎస్ జై శంకర్ అన్నారు. పహల్గామ్ దాడి తర్వాత, భారతదేశం సింధు జల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ నిర్ణయంపై మాట్లాడుతూ పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిలిపివేసే వరకూ ఈ ఒప్పందం నిలిపివేయబడుతుందన్నారు. ఈ క్రమంలో కశ్మీర్‌పై చర్చించాల్సిన ఒకే ఒక అంశం ఉందన్నారు. అది పాకిస్థాన్ అక్రమంగా ఆక్రమించిన భారత భూభాగాన్ని ఖాళీ చేయడం. దీని గురించి చర్చకు మేము సిద్ధంగా ఉన్నామని జైశంకర్ మరోసారి స్పష్టం చేశారు. కశ్మీర్ సమస్యపై ఎస్.జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంలో మూడో దేశం జోక్యం అవసరం లేదని, ఇది భారత్-పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక అంశమని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైన్యం పాకిస్థాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసినట్లు కేంద్రమంత్రి చెప్పారు. ఈ ఆపరేషన్ ద్వారా భారత సైన్యం తన సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిందన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత తీవ్రవాద రెసిస్టెన్స్ ఫ్రంట్ ఉగ్రవాద సంస్థను నిషేధించాలని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్ డిమాండ్ చేసింది. ఈ సంస్థకు వ్యతిరేకంగా ఆధారాలను సమర్పించేందుకు భారత్ సిద్ధంగా ఉంది. జైశంకర్ ఈ విషయంపై మాట్లాడుతూ పహల్గామ్ దాడిలో దోషులకు కఠిన శిక్ష విధించాలని ఐక్యరాజ్య సమితి సభ్యులు స్పష్టం చేశారు. ఈ విషయంలో భారత్‌కు అంతర్జాతీయ మద్దతు లభిస్తోందన్నారు. భారత్ దాడి తర్వాత పాకిస్థాన్ కూడా చైనా డ్రోన్‌లను ఉపయోగించినట్లు- జైశంకర్ వ్యాఖ్యానించారు. ప్రపంచం ఈ దాడిని చూసిందని అన్నారు.

# వసాయి విరార్ మున్సిపల్ కార్పొరేషన్ స్కామ్

- ముంబై, హైదరాబాద్‌లలో ఈడీ సోదాలు
- భారీగా నగదు, ఆభరణాలు స్వాధీనం

**హైదరాబాద్, మే 15 :** హైదరాబాద్‌లో మరోసారి ఈడీ సోదాలు కలకలం సృష్టించాయి. ముంబయి వసాయి విరార్ మున్సిపల్ కార్పొరేషన్ స్కామ్‌లో దర్యాప్తును ఈడీ ముమ్మరం చేసింది. ముంబయి వసాయి విరార్ మున్సిపల్ కార్పోరేషన్ స్కామ్‌లో భాగంగా ఈడీ అధికారులు.. ముంబై, హైదరాబాద్‌తో పాటు 12 ప్రాంతాల్లో గురువారం సోదాలు నిర్వహించారు. ముంబైలో టౌన్‌ప్లానింగ్ డిప్యూటీ- డైరెక్టర్‌గా పనిచేస్తున్న వైఎస్ రెడ్డి నివాసంలో ఈడీ అధికారులు తనిఖీలు చేసి.. భారీగా నగదును గుర్తించినట్లు సమాచారం. మొత్తం రూ.9 కోట్లకు పైగా నగదుతో పాటు రూ. 23.25 కోట్లు విలువ చేసే బంగారం, వజ్రాలను ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. దర్యాప్తులో భాగంగా గురువారం ముంబయి, హైదరాబాద్‌తో పాటు పలు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. రూ. 9.04 కోట్ల నగదు, రూ. 23.25 కోట్లు విలువ చేసే బంగారం, వజ్రాలు స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ తెలిపింది. ముంబయిలోని మిరా భయాందర్ కమిషనరేట్ పరిధిలో నమోదైన కేసుల ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసింది. ప్రభుత్వ, ప్రైవేటు- స్థలాల్లో అక్రమ నిర్మాణాలకు 2009 నుంచి అనుమతులు ఇచ్చారు. ఈ కేసులో సీతారాం గుప్తా, అరుణ్ గుప్తా కీలక నిందితులుగా ఉన్నారు. నిందితులు అధికారులతో కలిసి ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టి ప్రజలకు విక్రయించినట్లు- దర్యాప్తులో తేలింది.



ఇందులో భాగంగా వీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ డిప్యూటీ- డైరెక్టర్ వైఎస్ రెడ్డి నివాసంలో ఈడీ సోదాలు నిర్వహించింది. సోదాల్లో నిందితుల ఇళ్లలో నగదు, బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ తెలిపింది.

# నటుడు బెల్లంకొండ శ్రీనివాస్‌పై కేసు

**హైదరాబాద్, మే 15:** తనపై నమోదైన కేసు విషయంలో నటుడు బెల్లంకొండ శ్రీనివాస్ గురువారం పోలీసుల విచారణకు హాజరయ్యారు. అవసరం ఉన్నప్పుడు కోర్టు విచారణకు హాజరు కావాలని నటు-డికి పోలీసులు సూచించారు. శ్రీనివాస్ కారును సీజ్ చేసి, నోటీసులు ఇచ్చి పంపారు. జూబ్లీహిల్స్‌లోని జర్నలిస్టుల కాలనీలో నివాసం ఉంటున్న బెల్లకొండ శ్రీనివాస్ ఇంటికి వెళుతున్న సమయంలో రాంగ్ రూట్‌లో కారు నడిపినట్లు- పోలీసులు గుర్తించారు. తనని అడ్డుకున్న ట్రాఫిక్ పోలీసుతో ఆయన దురుసుగా ప్రవర్తించారు. దీంతో, ఆయనపై జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయిన సంగతి తెలిసిందే. టాలీవుడ్ హీరో బెల్లంకొండ శ్రీనివాస్‌కు జూబ్లీహిల్స్ పోలీసులు నోటీ-సులు ఇచ్చారు. ట్రాఫిక్ పోలీసుల విధులకు ఆటంకం కలిగించాడని ఇప్పటికే కేసు నమోదు చేసిన జూబ్లీహిల్స్ పోలీసులు, వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని నోటీసులో పేర్కొన్నారు. ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై దురుసుగా ప్రవర్తించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా బెల్లంకొండ శ్రీనివాస్ వ్యవహరించినట్లు ట్రాఫిక్ కానిస్టేబుల్ నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే శ్రీనివాస్ కారును పోలీసులు సీజ్ చేసినట్లు- తెలుస్తోంది. ఈనెల 13న రోడ్ నెంబర్ 45 మీదుగా జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ కాలనీలోని చౌరస్తా వద్ద హీరో బెల్లంకొండ శ్రీనివాస్ రాంగ్‌రూట్‌లో తన నివాసానికి వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే, అదే సమయంలో అక్కడ ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న నరేష్ అనే కానిస్టేబుల్ బెల్లంకొండ శ్రీనివాస్ వాహనాన్ని అడ్డుకున్నారు. రాంగ్ రూట్‌లో వెళ్లొద్దంటూ ఆయనకు సూచించారు. అయితే, కానిస్టేబుల్ చెబుతున్నప్పటికీ కూడా బెల్లంకొండ శ్రీనివాస్ ఏమాత్రం వినకుండా రాంగ్ రూట్‌లోనే ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుల్‌కు బెల్లంకొండ శ్రీనివాస్‌కు మధ్య వాగ్వివాదం



జరిగింది. కారును ఆపేందుకు ట్రాఫిక్ కానిస్టేబుల్ ప్రయత్నించగా.. ఆయన మీదుగానే కారును పోనిచ్చేందుకు హీరో యత్నించారు. ఇదే సమయంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ తప్పుకోవడంతో ప్రమాదం తప్పింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో హీరోపై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం
16 మే 2025



# పాక్ అణ్వాయుధాల గుట్టు తేల్చాలి

**న్యూఢిల్లీ, మే 15 :** బాధ్యతలేని, దుష్ట పాకిస్థాన్ వద్ద అ ణ్వాయుధాలు ఉండడం ఎంత వరకు క్షేమం అని ప్రపం చ దేశాల్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశ్నించారు. కాశ్మీర్‌లో పర్యటించిన సందర్భంగా శ్రీనగర్‌లోని బాదామి బాగ్ కంటోన్మెంట్‌లో గురువారం ఆయన మాట్లాడారు. బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న పాకిస్థాన్ వద్ద న్యూక్లియర్ ఆయుధాలు ఉండడం ఎంత వరకు సమంజసం అని రాజ్‌నాథ్ అడిగారు. అంతర్జాతీయ అణు ఇంధన ఏజెన్సీ .. పాకిస్థాన్ అణ్వాయుధాలను తన ఆధీనంలోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆపరేషన్ సిం ధూర్ సమయంలో జరిగిన దాడిలో.. కిరానా హిల్స్ సమీపంలోని నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్‌ను భారతీయ వైమాని క దళాలు దాడి చేశాయి. అయితే ఆ ఎయిర్‌బేస్ వద్ద న్యూక్లియర్ వార్‌హెడ్స్‌ను పాకిస్థాన్ దాచిపెట్టినట్లు తెలు స్తోంది. దాడి జరగడం వల్ల ఆ న్యూక్లియర్ వార్‌హెడ్స్ నుంచి అణుధార్మికత రిలీజ్ అవుతున్నట్లు- ప్రచారం జరుగుతున్నది. ఈ నేపథ్యంలో శ్రీనగర్ పర్యటనలో రక్ష ణ మంత్రి తన ప్రసంగంలో ఆ అంశాన్ని ప్రస్తావించారు. పెహల్గామ్ దాడి తర్వాత జమ్మూకశ్మీర్ ప్రజల్లో పాకిస్థాన్, ఉగ్రవాదులపై ఆగ్రహం



వ్యక్తం అయ్యిందని, జమ్మూకశ్మీర్ ప్రజలకు సెల్యూట్ చేస్తున్నానని, శుత్రవులను నాశనం చేసిన శక్తి ఇక్కడ ఉ ందని, పాకిస్థానీ చౌకీలు, బంకర్లను ధ్వంసం చేసిన తీరుతో శత్రుదేశం షాక్‌కు గురైందన్నారు. కిష్టమైన పరిస్థితుల్లో ఇక్కడ మీతో ఉండడం గర్వంగా భావిస్తున్నానని, ఆపరేషన్ సింధూర్ సమయంలో మీరు చేసిన పనిపట్ల దేశంగర్వంగా ఉందన్నారు. రక్షణ మంత్రి కన్నా ముందు తాను దేశ పౌరుడినని, ఓ మంత్రిగానే కాకుండా, ఓ పౌరుడిగా ధన్యవాదాలు చెబుతున్నట్లు రా జ్‌నాథ్ పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో పర్యటిస్తున్న రాజ్‌నా థ్‌కు ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ మాట్లాడుతూ.. ఉగ్ర శిబిరాలు ఎక్కడ ఉన్నా నాశనం చేస్తామని చెప్పారు. టెర్రరిస్టులతో పోరాడి ప్రాణత్యాగాలు చేసిన జవాన్లకు నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ అనేది కేవలం ఒక పేరు మాత్రమే కాదని.. అదొక కమిట్‌మెంట్ అని పేర్కొన్నారు. భారత్‌పై ఉగ్రదాడి జరిగితే.. దానిని యుద్ధ చర్యగానే పరిగణిస్తామన్నారు. మన దళాలు అద్భుతంగా పోరాడుతున్నాయని పేర్కొన్నారు. ఇంతటి ప్రతికూల పరిస్థితుల్లో కూడా వారి మధ్య ఉన్నందుకు గర్వంగా ఉందని పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి మృతులకు ఆయన నివాళులర్పించారు. ఇక ఈ పర్యటనలో భాగంగా పాకిస్థాన్ షెల్లింగ్‌లో దెబ్బతిన్న ప్రాంతాలను ఆయన సందర్శించారు. ఇక మన దళాల సంసిద్ధతను ఆయన పర్యవేక్షించనున్నారు. దీనిలోభాగంగా చినార్ కోర్ ప్రధాన కార్యాలయాన్ని ఆయన సందర్శించి.. ఆర్మీ, వాయుసేన సిబ్బందితో మాట్లాడనున్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ మంత్రి జమ్మూకశ్మీర్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. అంతకుముందు ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది కూడా జమ్మూకశ్మీర్‌లోనే పర్యటించారు. ఆయన నేడు చినార్‌కోర్‌లోని డాగర్స్ డివిజన్‌లోని అన్ని ర్యాంకుల అధికారులతో సమావేశమయ్యారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సరిహద్దుల వద్ద నిర్భయంగా, అప్రమత్తంగా ఉన్నారని అభినందించారు.



# శాంతి మంత్రాలకు చింతకాయలు రాలవు!

భారత్‌తో యుద్ధం గెలిచామని తమ సొంత ప్రజలను నమ్మించేందుకు పాక్ చేయని ప్రయత్నం లేదు. చివరకు విజయోత్సవాలను కూడా నిర్వహించుకుంది. ట్రంప్ కూడా తనవల్లనే యుద్ధం ఆగిందని ప్రచారం చేసుకుంటున్నారు. ప్రచార కండూతి ఇద్దరిలోనూ కనిపిస్తోంది. అయితే ఇందులో ఏది నిజమో భారత్‌ను చూస్తే తెలుస్తుంది. పాక్ ఎందుకు కాళ్లబేరానికి వచ్చిందో చెప్పాలి. ప్రపంచాన్ని బెదిరించి పబ్బం గడుపు కునే దుస్థితిలో ట్రంప్ ఉన్నారు. అడుక్కుతినే దుస్థితిలో పాక్ ఉంది. ఇండియా పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం కాల్పులు మొదలైన మూడు రోజులకే ముగిసిన సంగతి తెలిసిందే. ఎందుకు ముగిసాయన్నది పాక్‌కు బాగా తెలుసు. భారత్ కొట్టిన దెబ్బకు పాక్ కూసాలు కదిలిపోయాయి. మిస్సైల్స్, డ్రోన్ల దాడి కారణంగా భారీ ఆస్తినష్టం సంభవించింది. ఒకరకంగా పాక్‌పై కోలుకోలేని దెబ్బ పడింది. యుద్ధం ఇలాగే కొనసాగితే దేశం సర్వ నాశనం అవుతుందని పాక్ భావించింది. వెంటనే కాళ్ల బేరానికి వచ్చింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సాయంతో కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దీంతో కాల్పుల కొనసాగింపు ఆగిపోయింది. అయితే భారత్ మాత్రం ఆపరేషన్ సింధూర్ నిలిచి పోయిందని, ఎప్ఉడైనా కొనసాగుతుందని గట్టిగా హెచ్చరించింది. మోడీ జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగం తరవాత దేశంతో పాటు, ప్రపంచానికి కూడా భారత్ సత్తా ఏమిటో మరోమారు తెలిసిపోయింది. ఇండియా దెబ్బకు తోకముడిచిన కుక్కలా పాకిస్తాన్ బిక్కచచ్చిపోయింది. దాడులు, కాల్పుల విరమణ కోసం పరుగులు తీసింది. యుద్ధంలో పాకిస్తాన్ దారుణంగా దెబ్బతింది. ఇండియా డిప్లమేటిక్‌గా.. మిలటరీ పరంగా విజయం సాధించింది. ఇండియా ఎందుకు విజయం సాధించిందనే దానికి పటిష్టమైన నాయకత్వం, మిటిటరీ ఆధునీకరణ అని చెప్పక తప్పదు. గత కొన్ని వేల సంవత్సరాలుగా పరాయి పాలనలో మగ్గిన భారత్ స్వయం సమృద్ధి సాధించి, సైనికంగా బలోపేతం అయ్యింది. ఎదుటి వారు దాడిచేస్తే దెబ్బ కొట్టాల్సిందేనన్న లక్ష్యంతో పనిచేస్తోంది. చెంపకుచెంప కాదు...కాల్లు విరగ్గొడతామన్న ధైర్యాన్ని చూపిస్తోంది. ఈ విషయం పాకిస్తాన్‌కే బాగా తెలుసు. వరుసగా ఉగ్రదాడులతో భారత్‌ను దెబ్బకొట్టాలని చూసిన పాక్ ఇప్పుడు దెబ్బతింది. ఇక జీవితంలో మరువలేని అనుభవాన్ని సంపాదించింది. ఇకనుంచి ఉగ్రదాడులకు దాడులతోనే భారత్ సమాధానం చెబుతుందన్న విషయం ప్రధాని మోడీ స్పష్టం చేశారు. ఇకపోతే ఇప్పుడు అందరి చూపు.. పాకిస్తాన్ టెర్రరిస్టులను పెంచి పోషిస్తున్న విషయం వైపే ఉంది. టెర్రరిస్టులు చనిపోయినపుడు ఆర్మీ అధికారులు యూనిఫామ్‌లో అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అంటే దానర్థం.. అక్కడి టెర్రరిస్టులకు.. ఆర్మీ వాళ్లకు తేడా లేదని. పాక్ చరిత్ర గురించి బాగా తెలిసిన వారు..ఈ రెంటికీ విడదీయరాని సంబంధం ఉందని గుర్తించారు. ఇండియాతో యుద్ధం చేసి ఓడిపోయిన ప్రతీసారి తామే గెలిచామని పాకిస్తాన్ జబ్బలు చరుచుకుంటోంది. అందుకే ఉగ్రవాదులకు ఊతమిచ్చే చర్యలను పక్కన పెట్టి పాకిస్తాన్ తన సొంత ఇంటిని శుభ్రం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఇక బంగ్లా యుద్ధంనాటి 1971తో పోల్చితే మన దేశం ఆర్థికంగా ఎన్నో రెట్లు బలపడింది. మన సైనిక శక్తి పాటవాలు కూడా అనేక రెట్లు పెరిగాయి. అందుకే డ్రోన్లు, క్షిపణులతో పాకిస్థాన్ దాడులు చేసినప్పటికీ సమర్థంగా తిప్పి కొట్టాం. అలాగే ప్రతిదాడితో దాని పక్కటెముకలను విరగొట్టాం. మనవైపు చెప్పుకోదగిన నష్టం ఏమీ జరగలేదు. అంతర్జాతీయ సమీకరణాలు... 1971లో పాక్‌కు దన్నుగా అమెరికా, బ్రిటన్, చైనా వంటి దేశాలు నిలవగా... మన దేశానికి సమైక్య రష్యా మాత్రమే అండగా ఉండింది. ఇప్పుడు వాతావరణం మారింది. భారత్ శాస్త్ర సాంకేతికరంగంలో దూసుకు పోతోంది. భారతదేశం కూడా బలమైన ఆర్థిక శక్తిగా ఎదుగుతోంది. దీంతో భారత్ నుంచి ముప్పు తప్పదని భావించిన చైనా మనతో శత్రుత్వం పెంచుకుంటోంది. చైనాకు సామంత దేశంగా ఉండటానికి భారత్ ఎప్పటికీ అంగీకరించదు. ఈ కారణంగా చైనా వ్యూహాత్మకం గా పాకిస్థాన్‌ను చేరదీస్తోంది. దాయాది దేశానికి వివిధ రూపాల్లో సహాయం చేస్తోంది. మొన్నటికి మొన్న కూడా సైనికి సాయం చేసి భంగపడింది. అందుకే అరుణాల్ విషయంలో పేచీలు పటెటిఇ కెలక్కుంటోంది. ఇక అమెరికా కూడా చైనా ఎదుగుదలను నిరోధించే క్రమంలో దానితో సై అంటోంది. భవిష్యత్తులో చైనాతో తలపడాల్సి వస్తే భౌగోళికంగా పాక్ భూభాగం అమెరికాకు కావాలి. ఈ కారణంగా ఉగ్రవాదంపై తమది రాజీ లేని పోరు అంటూనే అమెరికా దొడ్డి దారిన పాకిస్థాన్‌కు సహాయం చేస్తోంది. ఈ నేపథ్యంలో సైనికపరంగా అత్యంత శక్తిమంతంగా ఉన్న రష్యా మాత్రమే ఎప్పటికైనా మనకు అంతో ఇంతో అండగా నిలవొచ్చు. పశ్చిమ దేశాలతో ఉన్న వైరం కారణంగా రష్యా కూడా చైనాకు పూర్తి వ్యతిరేకంగా వ్యవహరించే పరిస్థితి లేదు. ఈ కారణంగానే ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్న పాకిస్థాన్‌కు ఆర్థిక సహాయం చేయవద్దని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థకు భారత్ విజ్ఞప్తి చేసినా..డే వంద కోట్ల డాలర్ల సహాయం అందించడానికి అంగీకారం తెలిపింది. యుద్ధాలను భరించే స్థితిలో ప్రపంచ దేశాలు ఇప్పుడు లేవు. ఐదు దశాబ్దాల క్రితం పరిస్థితులు వేరు. అప్పుడు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కూడా లేవు. 1971 యుద్ధ సమయంలో అంతర్జాతీయ పరిణామాలు మన దేశ ప్రజలపై ప్రభావం చూపలేదు. ఇప్పుడు మన దేశం నుంచి ఎగుమతులు, దిగుమ తులు కూడా పెరిగాయి. ఇప్పుడంతా అభివృద్ధి, అర్థిక వృద్ధిపైనే అన్ని దేశాలు దృష్టి సారిస్తున్నాయి. పాక్ ఇందుకు భిన్నంగా ఉగ్రవాదులను ఎగదోస్తోంది. ఇలా ఎంతకాలం చేసినా అది మనుగడ సాగించదని గుర్తిస్తే మంచింది. అలా అని పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పకుండా ఉండలేం. మన దేశంతో యుద్ధం చేసి నెగ్గలేని పాకిస్థాన్ ఉగ్ర మూకలను పెంచి పోషించి మనపైకి ఉసిగొల్పుతోంది. తృతీయ ఆర్థిక శక్తిగా ఎదగాలను కుంటున్న భారత్‌కు ఈ యుద్ధం ప్రతిబంధకమే అవుతుంది. అలా అని చేతులు ముడుచుకొని కూర్చోలేని స్థితి. కశ్మీర్ అందాలను ఆస్వాదించడానికి వెళ్లిన పర్యాటకులను వారి భార్యల కళ్లెదుటే కాల్చి చంపిన ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడం ద్వారా మన దేశాన్ని పాకిస్థానే యుద్ధ రంగంలోకి లాగింది. పాముకు పాలు పోసి పెంచితే అది ఏదో ఒకరోజు మనల్నే కాటేస్తుంది. పాకిస్థాన్‌కు కూడా ఈ పరిస్థితి ఎదురవుతోంది.

# ముందు వెళ్లి క్షమాపణలు చెప్పండి

## కర్నల్ సోఫియా ఖురేషీపై అనుచిత వ్యాఖ్యలు .. మంత్రికి సుప్రీం ఆదేశాలు



**న్యూఢిల్లీ,మే15 :** సైనికాధికారి కర్నల్ సోఫియా ఖురేషీపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ముందుగా క్షమాపణలు చెప్పాలని మధ్యప్రదేశ్ మంత్రిని సుప్రీం ఆదేశించింది. ముందు వెళ్లి హైకోర్టులో క్షమాపణలు చెప్పండి. ఇలాంటి అంశాల్లో కాస్త సున్నితంగా వ్యవహరించం డని ఆగ్రహం వ్యక్తంచేసింది. పాకిస్థాన్‌తో పోరుకు సంబంధించి మీడియాకు వివరాలు వెల్లడిస్తూ వచ్చిన సైనికాధికారి కర్నల్ సోఫియా ఖురేషీపై మధ్యప్రదేశ్ గిరిజన సంక్షేమశాఖ మంత్రి విజయ్ షా చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. హైకోర్టు ఆదేశాల మేరకు ఆయనపై కేసు కూడా నమోదైంది. ప్రస్తుతం ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. హైకోర్టు ఆదేశాలపై ఆయన అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మంత్రి పిటిషన్‌ను శుక్రవారం విచారించేందుకు కోర్టు అంగీకరించింది. అంతేగాకుండా ఆయన తీరును తప్పుపట్టింది. ఎలాంటి మాటలు మాట్లాడుతున్నారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి మీడియాకు వివరాలను వెల్లడించిన కర్నల్ ఖురేషీని ఉద్దేశిస్తూ ఆమెను 'ఉగ్రవాదుల సోదరి' అని విజయ్ షా వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఇదికాస్త తీవ్ర దుమారం రేగడంతో మంత్రి వ్యాఖ్యలను హైకోర్టు బుధవారం సుమోటోగా తీసుకుంది. శత్రుత్వం, విద్వేషాన్ని ప్రోత్సహించినందుకు ఆయనపై ఎఫ్ఐఆర్‌ను నమోదు చేయాలని జస్టిస్ అతుల్ శ్రీధరణ్, జస్టిస్ అనురాధా శుక్లాలతో కూడిన ధర్మాసనం పోలీసులను ఆదేశించింది. ఎఫ్ఐఆర్ నమోదు చేసి తమకు నివేదించాలని రాష్ట్ర డీజీపీని న్యాయస్థానం ఆదేశించింది. దీంతో ఆయనపై పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు విచారణ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ... దేశంలో ఇంకా సమగ్రత, క్రమశిక్షణ, త్యాగం, నిస్వార్థం, గౌరవం, అజేయమైన ధైర్యం నిండి ఉన్న సంస్థ ఒక్క సైన్యం మాత్రమేనని పేర్కొన్నారు. అటు జాతీయ మహిళా కమిషన్ కూడా మంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించింది. బాధ్యతాయుత స్థానాల్లో ఉన్న మహిళలపై ఇటు- వంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని పేర్కొంది. మంత్రి చేసిన వ్యాఖ్యలపై భాజపా సీనియర్ నాయకుడు ముఖ్తార్ అబ్బాస్ నఖ్వీ స్పందించారు. విజయ్ షాను 'మూర్ఖుడు' అని ఆయన సంబోధించారు. మరోవైపు విజయ్ షాపై ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రధాని మోదీని కాంగ్రెస్ పార్టీ ప్రశ్నించింది.

# పాక్ అదుపులో 21 రోజులపాటు నరకం

## కళ్లకు గంతలు కట్టి మాటలతో హింస

న్యూఢిల్లీ, మే 15: పాక్ రేంజర్ల నిర్బంధంలో గత 21 రోజులుగా ఉన్న సరిహద్దు భద్రతా దళం బీఎస్ఎఫ్ జవాన్ పూర్ణమ్ కుమార్ షా విడుదలైన సంగతి తెలిసిందే. పాక్ అదుపులో ఉన్నప్పుడు ఆయనను నిద్ర పోనివ్వలేదని, దూషించారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. నిర్బంధంలో ఉన్నన్ని రోజులు పాక్ అధికారులు పూర్ణమ్‌ను మూడు ప్రాంతాల్లో తిప్పి ఒక లొకేషన్‌లో జైలు సెల్‌లో ఉంచారు. వారివద్ద ఉన్నన్ని రోజులు చాలావరకు కళ్లకు గంతలు కట్టే ఉంచారని సమాచారం. ఆయనను శారీరకంగా హింసకు గురిచేయలేదు కానీ.. మాటలతో మాత్రం వేధింపులకు గురిచేశారని ఆ వర్గాలు వెల్లడించాయి. కనీసం నిద్ర పోనివ్వలేదని, బ్రష్ చేసుకోవ్వలేదని తెలిపాయి. అలాగే సరిహద్దులో మోహరింపు గురించి, అక్కడ ఉండే సీనియర్ అధికారుల గురించి వివరాలు రాబట్టేందుకు ప్రయత్నించారని పేర్కొన్నాయి. కాంటాక్ట్ వివరాలు ఇవ్వాలని ఆ అధికారులు ఒత్తిడి చేశారని తెలుస్తోంది. అయితే బీఎస్ఎఫ్ నిబంధనల ప్రకారం ఆయన వద్ద ఎలాంటి ఫోన్ లేకపోవడంతో వారికి వివరాలు అందలేదు. ఇక ఈ ప్రశ్నలన్నీ అడిగిన అధికారులు సివిల్ దుస్తుల్లో ఉన్నారని సమాచారం. పంజాబ్‌లోని ఫిరోజ్‌పుర్ సెక్టార్‌లో అంతర్జాతీయ సరిహద్దు వెంబడి రైతులకు రక్షణగా గత నెల 23న గస్తీ నిర్వహిస్తున్న సమయంలో పూర్ణమ్ అస్వస్థతకు గురయ్యారు. సమీపంలో ఓ చెట్టు- కనబడటంతో దానికింద విశ్రాంతి తీసుకున్నారు. అది పాక్ భూభాగం అన్న విషయాన్ని గుర్తించలేకపోయారు. పాకిస్థాన్ రేంజర్స్ ఆయనను నిర్బంధంలోకి తీసుకున్నారు. జవాన్ విడుదల కోసం రెండు దేశాల భద్రతా దళాలు ఆరు సార్లు చర్చలు జరిపాయి. మరోవైపు పూర్ణమ్ కుటుంబసభ్యులు తీవ్రంగా ఆందోళన చెందారు. గర్భిణి అయిన ఆయన భార్య.. భర్త విడుదల కోసం కేంద్రాన్ని వేడుకున్నారు. కొన్నాళ్లపాటు- భారత్ అధికారుల అభ్యర్థనలు పట్టించుకోకుండా పాక్ రేంజర్లు కాలయాపన చేశారు. అయితే ఈనెల మొదటివారంలో రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్ సమీపంలో మన భూభాగంలోకి ప్రవేశించిన పాక్ రేంజర్ మహమ్మదుల్లాను బీఎస్ఎఫ్ అదుపులోకి తీసుకుంది. దీంతో పాకిస్థాన్ పైనా ఒత్తిడి పెరిగింది. ఈ క్రమంలోనే పూర్ణమ్‌ను విడుదల చేసింది. బీఎస్ఎఫ్ కూడా పాక్ రేంజర్‌ను అప్పగించింది.

# ఈ అధికారం మీకెవరిచ్చారు?

- సుప్రీం తీర్పుపై ప్రశ్నలు సంధించిన రాష్ట్రపతి

**న్యూఢిల్లీ, మే 15:** తమిళనాడు గవర్నర్ విషయంలో తీర్పు సందర్భంగా రాష్ట్రపతిని కూడా ప్రశ్నించిన సుప్రీం ధర్మాసనం తీరుపై రాష్ట్రపతి ముర్ము ఆగ్రహం వ్యక్తం చే శారు. ఈ అధికారం మీకెవరు ఇచ్చారో చెప్పాలని స్ప ష్టం చేశారు. ఈ మేరకు పలు ప్రశ్నలను సంధించారు. శాసనసభలో ఆమోదించిన బిల్లులను పరిశీలన పేరుతో గవర్నర్లు, రాష్ట్రపతి నెలల తరబడి జాప్యం చేస్తుండటంపై ఇటీవల సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ కేసులో ఏప్రిల్ 8న రాష్ట్రపతి, గవర్నర్లు గడువులోగా బిల్లులు ఆమోదించాల్సిదేనని ధర్మాసనం ఆదేశించింది. అయితే, తాజాగా అత్యున్నత న్యాయస్థానం నిర్ణయాన్ని భారత ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము తీవ్రంగా ఖండించారు. ఈ ఆదేశాలు రాజ్యాంగం ప్రకారం ఎలా చెల్లుబాటు అవుతాయని సుప్రీంను ప్రశ్నిస్తూ 14 ప్రశ్నలను సంధించారు. తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ కేసులో ఏప్రిల్ 8న సుప్రీంకోర్టు రాష్ట్ర బిల్లులపై రాష్ట్రపతి, గవర్నర్ 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని తీర్పు వెలువరించింది. గడువులోగా ఆమోదించడమో, వెనక్కి తిప్పిపంపడమో ఏదొకటి చేయాలని స్పష్టం చేసింది. బిల్లులు ఆమోదించకపోతే ఎందుకనే కారణాలు కచ్చితంగా చెప్పాలని తెలిపింది. ఈ తీర్పు తర్వాత కూడా ఇలాగే చేస్తుంటే సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చని, రాజ్యాంగ అధికరణం 142 ప్రకారం గవర్నర్ల నిష్క్రియాపరత్వాన్ని న్యాయ సమీక్ష చేసేందుకు సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టుకు ఉందని జస్టిస్ జేబి పార్దివాలా, ఆర్ మహదేవన్ ధర్మాసనం వెల్లడించింది. అయితే, సుప్రీం ఇలా కాలపరిమితి విధించడంపై రాష్ట్రప తి ద్రౌపది ముర్ము తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగంలో



అలాంటి నిబంధనేది లేనప్పుడు ఈ తీర్పు ఎలా ఇవ్వగలరని రాష్ట్రపతి ముర్ము అత్యున్నత న్యాయస్థానాన్ని ప్రశ్నించారు. జస్టిస్ జేబి పార్దివాలా, జస్టిస్ ఆర్ మహదేవన్ ఇచ్చిన 415 పేజీల తీర్పును సమీక్షించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 143(1) కింద రాష్ట్రపతికి ఉన్న అరుదైన అధికారాలను ఉపయోగించి 14 ప్రశ్నలపై సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరారు. నూతన సీజేఐగా జస్టిస్ బి.ఆర్.గవాయ్ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రాష్ట్రపతి ముర్ము ఈ తీర్పుపై స్పందించడం గమనార్హం. రాజ్యాంగం ప్రకారం కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలకు గల అధికారాల పరిమితిపై రాష్ట్రపతి ముర్ము సంధించిన ప్రశ్నలకు సర్వోన్నత న్యాయస్థానం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి. రాజ్యాంగంలో అలాంటి నిబంధనేదీ లేనప్పుడు.. సుప్రీంకోర్టు తీర్పు ఎలా ఇచ్చిందని ముర్ము ప్రశ్నించినట్లు సమాచారం. ఈ మేరకు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. రాజ్యాంగంలోని 143 ఆర్టికల్ కింద ఉ న్న ప్రత్యేక అధికారాలను వినియోగించుకొని సుప్రీంకోర్టు తీర్పుపై రాష్ట్రపతి పలు ప్రశ్నలు సంధించినట్లు- ఆ కథనాలు పేర్కొన్నాయి. ఈ ప్రశ్నలపై న్యాయస్థానం తమ అభిప్రాయాలను తెలియజేయాలని అడిగినట్లు తెలుస్తోంది. ఈ అంశంపై స్పందించేందుకు భారత ప్రధాన న్యాయమూర్తిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయ్ త్వరలోనే రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. తమిళనాడు శాసనసభ ఆమోదించిన 10 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నరు ఆర్.ఎన్.రవి ఆమోదించకుండా తన వద్దే ఉంచుకోవడం సరికాదని ఈ ఏడాది ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. దీనికి సంబంధించి 415 పేజీల తీర్పు వెలువరించింది. వర్నర్ గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని నిర్దేశిరచింది. బిల్లులను రాష్ట్ర ప్రభుత్వానికి వెనక్కి పంపిస్తున్నట్లయితే అందుకు గల కారణాలనూ జత చేయాలని తెలిపింది. ఈ తీర్పు తర్వాత కూడా గవర్నర్లు బిల్లులపై జాప్యం చేస్తుంటే సర్వోన్నత న్యాయస్థానాన్ని నేరుగా ఆశ్రయించవచ్చని, గవర్నర్ల నిష్క్రియాపరత్వం న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని స్పష్టంచేసింది. రాజ్యాంగ అధికరణం 142 ద్వారా అటువంటి సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టుకు ఉందని జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం తేల్చి చెప్పింది.





## నాలుగవ స్థానాన్ని ఎవరు భర్తీ చేస్తారు?

భారత దిగ్గజ క్రికెటర్ టెస్టు క్రికెట్ కు రిటైర్మెంట్ పలకడంతో అతని స్థానం నెం.4ను ఎవరు భర్తీ చేస్తారనేదానిపై సందేహాలు నెలకొన్నాయి. క్లాసిక్ ఫార్మాట్ లో ఈ నెంబర్లో గతంలో దిగ్గజాలు అయిన సచిన్ టెండూల్కర్, కోహ్లీ బ్యాటింగ్ చేశారు. ఇప్పుడు వీరిని మరిపించేలా ప్రదర్శన చేయాలి, లేకపోతే తప్పకుండా పోలిక వస్తుంది. అలాగే ఈ నెంబర్లో బ్యాటింగ్ చేయాలంటే అటు టెక్నిక్ తోపాటు ఇటు క్లాస్ కూడా ఉండాలి. ఈ నేపథ్యంలో ఈ నెంబర్లో బ్యాటింగ్ చేయగల ఆటగాడిని మాజీ ఓపెనర్ వసీం జాఫర్ సూచించాడు. టెస్టు కెప్టెన్ గా అందరూ భావిస్తున్న శుభమాన్ గిలే ఈ బాధ్యత తీసుకోవాలని సూచించాడు. ఇప్పుడు ఇరవైల్లోనే ఉన్న గిల్.. దీర్ఘకాలంలో ఈ స్థానంలో రాణిస్తాడని ఆశాభావం వ్యక్తం చేశాడు. ఇక ఇప్పటివరకు వివిధ స్థానాల్లో 32 టెస్టులాడిన గిల్.. కేవలం 35 సగటుతో విమర్శల పాలయ్యాడు. ఈ స్థానంలో కుదురుకుంటే, తన కెరీర్ లో పరుగుల వరదకు ఢోకా ఉండదని విశ్వాసం వ్యక్తం చేశాడు. అతనికంటే సీనియర్ అయిన కేఎల్ రాహుల్ ఈ స్థానానికి బదులు మరో స్థానంలో ఆడాలని సూచించాడు. టెస్టుల్లో యశస్వి జైస్వాల్ తో కలిసి ఓపెనింగ్ లోనే కేఎల్ రాహుల్ బ్యాటింగ్ చేయాలని జాఫర్ సూచించాడు. బోర్డర్–గావస్కర్ ట్రోఫీలో ఈ జోడీ అద్భుతంగా రాణించిన విషయాన్ని గుర్తు చేశాడు. మంచి బ్యాటింగ్ పెయిర్ ను విడగొట్టడం దేనికని, అనవసర ప్రయోగాలు చేయడం అవసరం లేదని పేర్కొన్నాడు. ఇక 33 ఏళ్ల రాహుల్ కంటే కూడా కేవలం 26 ఏళ్ల గిల్ నే నెంబర్ 4లో ఆడించడం కరెక్టని అభిప్రాయపడ్డాడు. ఇక గతంలో ఓపెనర్ గా ఆడిన గిల్.. చటేశ్వర్ పుజారా నుంచి నెం.3 స్థానాన్ని తన సొంతం చేసుకున్నాడు. అయితే ఈ స్థానంలో ఎవరు ఆడాలనే దానిపై జాఫర్ జవాబిచ్చాడు. గుజరాత్ టైటాన్స్ తరపున పరుగుల వరద పారిస్తున్న సాయి సుదర్శన్ నెం.3 స్థానానికి అతికినట్లు సరిపోతాడని జాఫర్ విశ్వాసం వ్యక్తం చేశాడు. మంచి టైమింగ్, టెంపర్మెంట్ తన సొంతమని, ఈ ఐపీఎల్లో తను సత్తా చాటాడని గుర్తు చేశాడు. గిల్ స్థానంలో నెం.3లో సుదర్శన్ ను ఆడిస్తే, ఓపెనర్లుగా రాహుల్– జైస్వాల్ జోడీ, సుదర్శన్, గిల్ తో టాప్–4 పటిష్టంగా ఉంటుందని పేర్కొన్నాడు. అయితే టీమ్ మేనేజ్మెంట్ దీనిపై నిర్ణయం తీసుకోవాలి. ఇంగ్లాండ్ లో తొలి టెస్టు సందర్భంగా దీనిపై స్పష్టత వస్తుంది. మరోవైపు నెంబర్ ఫోర్ లో ఆడటానికి చాలామంది బ్యాటర్లు తహతహలాడుతున్నారు. సర్ఫరాజ్ ఖాన్, రజత్ పతిదార్‌తోపాటు శ్రేయస్ అయ్యర్ కూడా ఈ స్థానంపై కన్నేశాడు. వీరిలో తుదిజట్టులో ఎంతమంది ఉంటారో అనే దానిపై సందేహాలు నెలకొన్నాయి. అయితే ప్లేయింగ్ లెవన్ ఎలా ఉండబోతోందో, కొత్త సారథి, హెడ్ కోచ్ గౌతం గంభీర్ ప్రణాళికలు ఏవిధంగా ఉంటాయో చూడటానికి మరో నెలరోజులు ఆగాల్సిందేనని విశ్లేషకులు పేర్కొంటున్నారు.


## యువ ఆటగాడికి స్థానం కోసమే కోహ్లీ రిటైర్మెంట్!!

దిగ్గజ క్రికెటర్లు విరాట కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించడం వెనకాల చాలా పెద్ద కథే నడిచిందని తాజాగా కొన్ని కథనాలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా కోహ్లీ సడెన్ రిటైర్మెంట్ నిర్ణయం వెనకాల ఒక ఉద్దేశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే సీనియర్ ఆటగాళ్లు రిటైర్మెంట్ కు దగ్గర పడిన స్థితిలో జట్టు సంధి కాలంలో కెప్టెన్ గా ఉండాలని కోహ్లీ భావించాడని తెలుస్తోంది. అందుకే ఇంగ్లాండ్ పర్యటనకు తనను సారథిగా ఎంపిక చేయాలని బోర్డును కోరాడని సమాచారం. అయితే ఈ నిర్ణయాన్ని బోర్డు సున్నితంగా తిరస్కరించి, యువ ఆటగాడికి ఇవ్వనున్నామని చెప్పడంతో కోహ్లీ ఇలా సడెన్ గా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు గత రెండేళ్లుగా ఫామ్ లేమితో సతమతమవుతున్న కోహ్లీ.. తన వీడ్కోలు సిరీస్ లాగా ఇంగ్లాండ్ సిరీస్ ఆడాలని, అందులో సత్తా చాటి, తనకెంతో ఇష్టమైన రెడ్ బాల్ ఫార్మాట్ కు టాటా చెప్పాలని భావించినట్లు తెలుస్తోంది. బీసీసీఐ నిర్ణయంతో అసంతృప్తికి లోనయిన కోహ్లీ.. తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని మాజీ హెడ్ కోచ్ రవి శాస్త్రితో పంచుకున్నాడని సమాచారం. అలాగే తన డియరెస్ట్ ఫ్రెండ్ తోపాటు బోర్డులోనే చాలా ఇన్ఫ్లుయెన్స్ ఉన్న రాజీవ్ శుక్లాతో పలు దఫాలుగా ఈ నిర్ణయంపై చర్చలు జరిగాయని తెలుస్తోంది. అయితే ఇవేమీ కోహ్లీ రిటైర్మెంట్ నిర్ణయాన్ని మార్చలేక పోయాయని, దీంతో ఆటకు అల్విదా పలికినట్లు సమాచారం. అలాగే నిర్ణయాన్ని ప్రకటించేముందు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ తోనూ రెండుసార్లు మాట్లాడాడని, ఐపీఎల్ కు స్మాల్ బ్రేక్ రావడంతో, ఈ చర్చలు ముమ్మరంగా సాగినట్లు తెలుస్తోంది.గతంలో ఉన్నట్లుగా డ్రెస్సింగ్ రూం.. ప్రస్తుతం లేదని, తనకు ఫ్రీ హ్యాండ్ ఇవ్వడం లేదని కోహ్లీ కంప్లయింట్ చేసినట్లు తెలుస్తోంది. అలాగే మునుపటిలాగా సీనియర్లకు ఉన్న సౌకర్యాలు కరువైనట్లు తెలుస్తోంది. ఈ విషయమై బోర్డు పెద్దలతో మాట్లాడినా పెద్దగా ఫలితం లేదని సమాచారం. నిజానికి ఇంగ్లాండ్ టూర్ తర్వాత రోహిత్, కోహ్లీ రెడ్ బాల్ కు దూరమవ్వాలని భావించారని, అయితే పరిస్థితులు అనుకూలించక అంతకుముందు గానే అల్విదా చెప్పినట్లు తెలుస్తోంది. ఇక రెడ్ బాల్ క్రికెట్లో పది వేల పరుగులను సాధించాలని కోహ్లీ ఎన్నోసార్లు చెప్పాడు. అయితే ఆ కోరిక తీరకుండానే తను టెస్టు ఫార్మాట్ కు వీడ్కోలు పలికాడు. అలాగే కేవలం వన్డేలకే పరిమితమవడంతో మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ నెలకొల్పిన అంతర్ జాతీయ వంద సెంచరీల రికార్డును కూడా విరాట్ కోహ్లీ చేరే అవకాశం లేదని తెలుస్తోంది.

# టెస్ట్ కెప్టెన్ రేసులోకి మరో పేరు!

## రెండేళ్ల పాటు కెప్టెన్‌గా రవీంద్ర జడేజా?!

రోహిత్ శర్మ రిటైర్మెంట్ తర్వాత టీమిండియా కొత్త టెస్ట్ కెప్టెన్ గురించి చాలా చర్చలు జరుగుతున్నాయి. భారత జట్టు కెప్టెన్సీ రేసులో శుభ్‌మన్ గిల్, జస్‌ప్రీత్ బుమ్రా పేర్లు ముందంజలో ఉన్నాయి. జస్‌ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్‌ను దృష్టిలో ఉంచుకుని, కెప్టెన్సీ బాధ్యతను శుభ్‌మన్ గిల్‌కు అప్పగించవచ్చని భావిస్తున్నారు. అయితే భారత మాజీ బౌలర్ రవిచంద్రన్ అశ్విన్ కెప్టెన్ కోసం ఒక ఆటగాడి పేరును సూచించాడు. అశ్విన్ సూచించిన ఆటగాడి పేరు కూడా ఎప్పుడూ చర్చలోకి రాలేదు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్ అయిన తర్వాత జట్టులో అత్యంత అనుభవజ్ఞుడైన ఆటగాడిని జట్టుకు కెప్టెన్‌గా చేయాలని అశ్విన్ సూచించాడు. రవిచంద్రన్ అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో స్పోర్ట్స్ జర్నలిస్ట్ విమల్ కుమార్‌తో మాట్లాడుతూ .. టీమిండియా కొత్త టెస్ట్ కెప్టెన్ గురించి మాట్లాడారు. 25 ఏళ్ల శుభ్‌మన్ గిల్‌పై ఇప్పుడు అంత ఒత్తిడి తీసుకురావడం సరైనది కాదని అశ్విన్ అన్నాడు. రవీంద్ర జడేజాను రెండేళ్ల పాటు కెప్టెన్‌గా చేయవచ్చని ఆయన అన్నారు. "జట్టులో అత్యంత అనుభవజ్ఞుడైన ఆటగాడు రవీంద్ర జడేజా. మీరు కొత్త ఆటగాడికి శిక్షణ ఇవ్వాలనుకుంటే జడేజాను రెండేళ్లపాటు కెప్టెన్‌గా చేయండి. జడేజా రెండేళ్ల పాటు జట్టుకు నాయకత్వం వహించవచ్చు. శుభ్‌మన్ గిల్‌ను రవీంద్ర జడేజాకు డిప్యూటీ అంటే వైస్ కెప్టెన్‌గా చేయవచ్చు" అని అశ్విన్ అన్నాడు. భారత జట్టుకు కెప్టెన్ కావడం ప్రతి ఆటగాడి కల అని అశ్విన్ అన్నాడు. ఈ క్రమంలో రవీంద్ర జడేజా కూడా ఈ పాత్రను సంతోషంగా అంగీకరిస్తాడని చెప్పుకొచ్చాడు. జడేజాను కెప్టెన్ గా చేయమని తాను బలవంతం చేయడం లేదని.. కానీ జడేజాకు కెప్టెన్సీని అప్పగించడంలో ఎటువంటి హాని లేదని అశ్విన్ పేర్కొన్నాడు. రవీంద్ర జడేజా గతంలో ఐపీఎల్‌లో కెప్టెన్‌గా వ్యవహరించాడు. అయితే రవీంద్ర జడేజా కెప్టెన్సీలో చెన్నై సూపర్ కింగ్స్ ప్రదర్శన చాలా నిరాశపరిచింది. రవీంద్ర జడేజా సీజన్ మధ్యలో కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. రవీంద్ర జడేజాకు అనుభవానికి లోటు లేదు. రవీంద్ర జడేజా 2012లో టెస్ట్ క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు. అంటే జడేజా భారత్ తరఫున టెస్టుల్లో 13 సంవత్సరాల నుంచి ఆడుతున్నాడు. జడేజా తన బ్యాటింగ్, బౌలింగ్‌తో టీమిండియా అనేక మ్యాచ్‌లను గెలిపించడంలో సహాయపడ్డాడు.



## 2025 ఐపీఎల్ 17న రీస్టార్ట్

### హంగు, ఆర్భాటాలు లేకుండా నిర్వహణ!!



2025 ఐపీఎల్ మే 17న రీస్టార్ట్ కానుంది. ప్లే ఆఫ్స్ రేసులో ఉన్న జట్లన్నీ టోర్నీకి రెడీ అవుతున్నాయి. ఆటగాళ్లు ఇప్పటికే తమతమ ఫ్రాంఛైజీ క్యాంపుల్లో చేరి ప్రాక్టీస్ మొదలు పెట్టేశారు. మే 17న ఆర్సీబీ–కేకేఆర్ మ్యాచ్‌తో టోర్నీ పునః ప్రారంభం కానుంది. అయితే మిగిలిన మ్యాచ్?లను ఎలాంటి హంగు, ఆర్భాటాలు లేకుండా నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుత ఐపీఎల్‌లో ప్లేఆఫ్స్ సహా 17 మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. అయితే ఈ మ్యాచ్‌లను సింపుల్‌గానే నిర్వహించాలని టీమ్ఇండియా మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ బీసీసీకి సూచించాడు. గ్రౌండ్‌లో చీర్ లీడర్స్, డీజే హడావుడి లేకుండా టోర్నీ జరపాలని బోర్డుకు చెప్పాడట. గతనెల కశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో కుటుంబాల గౌరవార్థం ఈ నిర్ణయం తీసుకోవాలని కోరినట్లు తెలుస్తోంది. అయితే గావస్కర్ ప్రస్తావించిన అంశాన్ని బీసీసీఐ కూడా పరిగణలోకి తీసుకున్నట్లు సమాచారం. అందుకు సమ్మతిస్తూ హంగు, ఆర్భాటాలు లేకుండా మిగతా మ్యాచ్‌లు నిర్వహించేందుకు బీసీసీఐ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.కాగా, పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో మే 08న టోర్నీ తాత్కాలిక వాయిదా పడింది. ధర్మశాల వేదికగా జరిగిన దిల్లీ– పంజాబ్ మ్యాచ్?ను మధ్యలోనే రద్దు చేశారు. దేశంలో నెలకొన్ని టెన్షన్ వాతావరణం దృష్యా టోర్నీకి బ్రేక్ ఇచ్చారు. తాజాగా భారత్– పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడం వల్ల టోర్నమెంట్?ను మళ్లీ ప్రారంభిస్తున్నారు. అయితే భద్రతా కారణాల వల్ల మిగిలిన టోర్నీని ఆరు వేదికల్లో నిర్వహిస్తున్నారు. మే 17న పునః ప్రారంభం కానున్న టోర్నీ జూన్ 03న ముగుస్తుంది. అయితే ఈసారి ఐపీఎల్?లో ప్లేఆఫ్స్ రేసు రసవత్తరంగా సాగేలా కనిపిస్తోంది. టోర్నీలో ఇప్పటికే 57 మ్యాచ్‌లు పూర్తైనా అధికారికంగా ఏ జట్టు కూడా ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించలేదు. మూడు (సన్‌రైజర్స్, రాజస్థాన్, చెన్నై) జట్లకు మినహా ఏడు టీమ్స్?కు ప్లేఆఫ్స్ అవకాశాలు సజీవంగా ఉన్నాయి. దీంతో మిగిలిన టోర్నీ ఫుల్ మజా అందించడం పక్కా.

## 10వ తరగతి పరీక్షల్లో ఫెయిలైన వైభవ్ సూర్యవంశీ?



యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ మరోసారి వార్తల్లోకెక్కాడు. ఇటీవల వైభవ్ ఐపీఎల్?లో అరంగేట్రం చేసిన అత్యంత పిన్న వయస్కుడిగా రికార్డ్ కొట్టాడు. ఆ తర్వాత కెరీర్?లో ఆడిన మూడో మ్యాచ్?లోనే విధ్వంసం సృష్టించాడు. కేవలం 35 బంతుల్లోనే సెంచరీ బాది యావత్ క్రికెట్ ప్రపంచం దృష్టిని తన వైపునకు తిప్పుకున్నాడు. ఇవన్నీ అటుంచితే తాజాగా మరోసారి వైభవ్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాడు. అతడు 10వ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయ్యాడంటూ జోరుగా ప్రచారం సాగుతోంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్?ఈ) ఇటీవల 10వ తరగతి పరీక్ష ఫలితాలు వెల్లడించింది. ఈ ఫలితాల్లో ఐపీఎల్ సంచలనం వైభవ్ ఫెయిల్ అయ్యాడంటూ సోషల్ మీడియాలో ప్రచారం సాగుతోంది. అతడి పరీక్షా పేపర్లను బీసీసీఐ డీఆర్ఎస్ పద్ధతిలో రివ్యూ చేయాలంటూ ఓ పోస్ట్ వైరల్ అవుతోంది. అయితే అది 'సెటైరికల్ పోస్ట్'. వైభవ్ 10వ తరగతి ఫెయిల్ అయ్యాడంటూ వస్తున్న వార్తల్లో ఏ మాత్రం నిజం లేదు.'ఫెయిల్ అయ్యాడనే దాంట్లో నిజం లేదు. మరి పాసయ్యాడా?' అంటూ ఫ్యాన్స్ గూగుల్?లో తెగ వెతికేస్తున్నారు. అయితే వైభవ్ పాస్ కూడా కాలేదు. అదేంటి అనుకుంటున్నారా? అసలు పరీక్ష రాస్తేనే కదా, ఫెయిల్ లేదా పాస్ అయ్యేది. వాస్తవానికి వైభవ్ ఈ ఏడాది ఎలాంటి %జదీూజు 10ష్ట్ర% పరీక్షలు రాయలేదు. సోషల్ మీడియా పోస్టులన్నీ ఉత్తుత్తి ప్రచారమే!అయితే వైభవ్ ఐపీఎల్? కారణంగానే పది పరీక్షలు రాయలేదని కథనాలు వస్తున్నాయి. అవి కూడా రూమర్సే. ఎందుకంటే వైభవ్ ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్నట్లు తెలుస్తోంది. ఈ లెక్కన మనోడు 10వ పరీక్షలకు ఇంకో ఏడాది సమయం ఉందన్న మాట!ఇక వైభవ్ క్రికెట్ కెరీర్ విషయానికొస్తే, గతనెల లఖ్?నవూ మ్యాచ్?తో ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. ఈ సీజన్?లో 5 మ్యాచ్?ల్లో వైభవ్ 155 పరుగులు చేశాడు. ఇందులో గుజరాత్?పై 35 బంతుల్లో సెంచరీ బాది, ఐపీఎల్?లో అత్యంత వేగంగా శతరం నమోదు చేసిన భారత బ్యాటర్?గా నిలిచాడు. ఇక గతేడాది జరిగిన మెగా వేలంలో రాజస్థాన్ ఫ్రాంఛైజీ అతడిని రూ. 1.10 కోట్లకు దక్కించుకుంది.

## వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు భారీ ప్రైజ్‌మనీ

2025 వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు ఆస్ట్రేలియా– సౌతాఫ్రికా సిద్ధం అవుతున్నాయి. ప్రతిష్ఠాత్మక లార్డ్స్ మైదానం వేదికగా జూన్ 11 నుంచి 14 దాకా ఈ ఫైనల్ జరగనుంది. ఇరుజట్లు ఇప్పటికే తమతమ జట్లను ప్రకటించేశాయి. ఈ క్రమంలో ఐసీసీ ఛైర్మన్ జై షా డబ్ల్యూటీసీ 2025 ప్రైజ్‌మనీని గురువారం ప్రకటించారు. గతంలో కంటే ఈసారి ఐసీసీ భారీగా ప్రైజ్?మనీ అందించనుంది. మొత్తం ఫైనల్‌లో ఇరుజట్లకు $5.7 మిలియన్ డాలర్లు (సుమారు రూ.48 కోట్లు) ఇవ్వనుంది. వరల్డ్‌టెస్టు ఛాంపియన్‌గా నిలిచిన జట్టు భారీ మొత్తంలో ప్రైజ్‌మనీ అందుకోనుంది. ఫైనల్?లో విజయం సాధించిన జట్టుకు $ 3.6 మిలియన్ డాలర్లు (సుమారు రూ.31 కోట్లు) భారీ నజరానా అందనుంది. గత రెండు సీజన్ (2021, 2023)కంటే ఇది దాదాపు రెండింతలు. గతంలో 2021, 2023 డబ్ల్యూటీసీ టోర్నీల్లో ఛాంపియన్ జట్లకు రూ.14 కోట్లు ఇచ్చారు.రన్నరప్ ప్రైజ్‌మనీ కూడా భారీగానే పెంచారు. ఈసారి ఫైనల్‌లో ఓడిన జట్టు రన్నరప్‌గా $2.16 మిలియన్ డాలర్లు (సుమారు రూ.18 కోట్లు) అందుకోనుంది. గతంలో కంటే ఇది 162 శాతం ఎక్కువ. 2021, 2023 డబ్ల్యూటీసీ టోర్నీల్లో రన్నపర్ జట్లకు రూ.8 కోట్లే అందించారు. అయితే ఛైర్మన్ జై షా ఎక్స్‌లో ప్రైజ్‌మనీ అనౌన్స్ చేశారు. భారీగా నజరాన పెంచేందుకు గల కారణాన్ని ఇందులో క్లారిటీగా రాసుకొచ్చారు. 'WTC 25 ఫైనల్ ప్రైజ్‌మనీ హ్యాపీగా అనౌన్స్ చేస్తున్నా. ఆస్ట్రేలియా– సౌతాఫ్రికా మధ్య ఫైనల్‌లో ఛాంపియన్ జట్టుకు $3.6 మిలియన్ డాలర్లు దక్కుతాయి. అలాగే రన్నరప్‌కు $2.1 మిలియన్ అందుతాయి. అయితే టెస్టు క్రికెట్‌కు ప్రాధాన్యత ఇస్తూ, WTC సైకిల్ (టోర్నీ) ప్రోత్సహించడానికి ప్రైజ్‌మనీ పెంచాము' అని జై షా రాసుకొచ్చారు.




**జట్లు ఇవే**

ఆస్ట్రేలియా : ఉస్మాన్ ఖవాజా, సామ్ కాన్‌స్టాస్, మార్నస్ లాబుషేన్, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, అలెక్స్ కేరీ, జోష్ ఇంగ్లిస్, కామెరాన్ గ్రీన్, వెబ్‌స్టర్, పాట్ కమ్మిన్స్ (కెప్టెన్), మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్, స్కాట్ బోలాండ్, నాథన్ లియాన్, మాట్ కుహ్నెమాన్. ట్రావెలింగ్ రిజర్వ్ : బ్రెండన్ డాగెట్

సౌతాఫ్రికా : టోనీ డి జోర్జి, ర్యాన్ రికెల్టన్, ఎయిడెన్ మార్‌క్రమ్, టెంబా బావుమా (కెప్టెన్), డేవిడ్ బెడింగ్‌హామ్, ట్రిస్టన్ స్టబ్స్, కైల్ వెర్రెయిన్, వియాన్ ముల్డర్, మార్కో జాన్సెన్, కార్బిన్ బాష్, కగిసో రబాడా, లుంగి ఎంగ్డి, డేన్ ప్యాటర్సన్, కేశవ్ మహరాజ్, సెనురన్ ముత్తుసం



# దిశా సెల్ఫీ దెబ్బకు మైండ్ బ్లాక్

సెల్ఫీ క్వీన్ దిశా పటానీ మరోసారి సెల్ఫీతో చెలరేగింది. ఆదమరిచి సెల్ఫీ తీసుకుంటున్న దిశా పటానీని సీసీ కెమెరా ఎలా క్లిక్ చేసిందో చూసారు కదా! అలా గదిలో బికినీ అందాలను తనివి తీరా చూసుకుంటూ పనిలో పనిగా సెల్ఫీ కోసం ట్రై చేస్తూ ఇలా దొరికిపోయింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్ లో దుమారం రేపుతోంది.


దిశా పటానీ ఇటీవల తన చేతిపై %ాణ% అనే పచ్చబొట్టుతో కనిపించి రకరకాల సందేహాలకు తెర తీసింది. పి - అంటే ప్రభాస్. డి అంటే దిశా.. ఆ ఇద్దరి మధ్యా ఏదో నడుస్తోంది అంటూ ఒకటే ప్రచారం సాగింది. కల్కి 2898 ఏడి లో నటించాక ఆ ఇద్దరి మధ్యా స్నేహం పెరిగిందన్న గుసగుస వినిపించింది. అయితే పిడి అంటూ టీజ్ చేసిన దిశా పాపులర్ కమర్షియల్ బ్రాండ్ కి ప్రచారం చేసుకుంది.

ఇదిలా ఉంటే ఇటీవల కొందరు కుర్రాళ్లు తమ గదుల్లో దిశా పోస్టర్‌ను ఉంచి, ఆన్‌లైన్‌లో తమ ప్రేమను ప్రకటించిన చిలిపి పని సంచలనం సృష్టించింది. ముఖ్యంగా కాలేజీ అబ్బాయిల బృందం దాని కంటే వింతైన పనితో చర్చగా మారారు. వ్యాలెంటైన్స్ డే పేరుతో యూత్ బోలెడంత రచ్చ చేసారు. బోయ్స్ అంతా ఏదో ఒక రోజు తమ కన్యత్వాన్ని కోల్పోవడానికి ఒక పూజలు పునస్కారాలు చేయడం షాక్ కి గురి చేసింది. దిశా అందచందాల ప్రదర్శన, నటనకు వీరంతా వీరాభిమానులు. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది.



# దాదాసాహెబ్ ఫాల్కే బయోపిక్‌లో ఎన్టీఆర్?

తాజా సమాచారం ప్రకారం సినీ పితామహుడిగా పరిశ్రమ కొనియాడే దాదాసాహెబ్ ఫాల్కే బయోపిక్ లో నటించేందుకు తారక్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు ప్రచారం నడుస్తుంది. ఈ ప్రాజెక్టు వెనుక రాజమౌళి, కార్తికేయ, వరుణ్ గుప్తా ప్రమేయం కూడా ఉందని టాక్. అంతే కాదు.. ఇప్పటికే స్క్రిప్ట్ కూడా సిద్ధం కాగా, అది విన్న జూనియర్ ఎన్టీఆర్ చాలా ఎగ్జైట్ అయి ఓకే చేశారట. అయితే భారతీయ చలన చిత్ర పరిశ్రమ ప్రస్థానాన్ని ఆవిష్కరిస్తూ రెండేళ్ల కిందటనే 'మేడ్ ఇన్ ఇండియా' అనే సినిమా అనౌన్స్ చేయగా, దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి సమర్పణలో నితిన్ కక్కర్ మూవీని తెరకెక్కించబోతున్నట్టు తెలిపారు. దీనికి సంబంధించిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు, త్వరలో వెల్లడిస్తామని అప్పుడు చెప్పగా, ఆ తర్వాత దాని నోరు విప్పింది లేదు. కాని ఇప్పుడు ఉన్నట్టుండి ఇందులో ఎన్టీఆర్ నటిస్తారని వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. దాదాసాహెబ్ ఫాల్కే జీవితం చాలా పెద్దది. అలాంటి కథలను కచ్చితంగా ఇప్పటి తరానికి పరిచయం చేయాల్సిన అవసరం ఎంతైన ఉంది. అందుకే జూనియర్ ఎన్టీఆర్ లాంటి నటు-డు అయితేనే ఈ ప్రాజెక్ట్ భాగా చేయగలరు. మరి ఇండియన్ సినిమా పుట్టుక, పెరుగుదలను తెలియజేస్తూ.. సినిమాలకి బీజం ఎక్కడ పడింది, ఎదిగే క్రమంలో ఎలాంటి ఒడిదుడుకులు ఎదుర్కోవలసి వచ్చింది అనేది చిత్రంలో చూపించనున్నారట.




# అందాల ప్రగ్య

కంచె బ్యూటీ ప్రగ్య జైశ్వాల్ ఇటీవల ముంబై పరిశ్రమలో అవకాశాల వేట సాగిస్తున్న సంగతి తెలిసిందే. సల్మాన్ ఖాన్ లాంటి పెద్ద హీరో ఈ భామకు అవకాశం కల్పించినా అదృష్టం కలిసి రాలేదు. ప్రస్తుతం తన స్నేహితురాళ్లు మంచు లక్ష్మి, రకుల్ తో కలిసి తన కెరీర్ గేమ్ ఛేంజర్ ఛాన్స్ కోసం వేచి చూస్తోంది. ఇదే సమయంలో వరుస ఫోటోషూట్లతో విరుచుకుపడుతూ అభిమానులను యంగేజ్ చేస్తోంది.

తాజాగా మరోసారి ప్రగ్య ఓ స్పెషల్ ఫోటోషూట్ తో అందరి దృష్టిని ఆకర్షించింది. మేకప్ రూమ్ లో మేకప్ సెషన్స్ లో ఉన్న ప్రగ్య అలా అద్దంలో తన రూపాన్ని చూసుకుని మురిసిపోతోంది. పక్కనే మేకప్ ఆర్టిస్ట్ ఎనర్జిటిగ్గా ఫోటోకు ఫోజులిచ్చాడు. ఈ ఫోటోలో ప్రగ్య పసుపు రంగు ఫ్రాకులో ఎంతో బ్యూటిఫుల్ గా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్ లో వైరల్ గా దూసుకెళుతోంది. అద్దంలో చిక్కిన అందాల భామ అంటూ అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

ప్రగ్య ప్రస్తుతం హిందీ చిత్రసీమలో ఔత్సాహిక దర్శకులు వినిపించిన కథలు వింటోందని సమాచారం. కానీ ఇంకా అధికారికంగా ఏదీ ఫైనల్ చేయలేదు. త్వరలోనే తదుపరి సినిమాకి సంబంధించిన అప్ డేట్ చెబుతుందని అభిమానులు భావిస్తున్నారు.



# పాపం... ఈమె పరిస్థితి ఏమి బాగాలేదట

పెద్దగా సినిమాల్లో నటించకున్నా, బిగ్ బాస్‌కి వెళ్లినా అక్కడ ఎక్కువ రోజులు లేకున్నా ఉర్ఫీ జావేద్ సోషల్ మీడియా ద్వారా పాపులారిటీని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. ఎంతో మంది హీరోయిన్స్‌తో పోల్చితే సోషల్ మీడియాలో ఉర్ఫీకి ఉన్న ఫాలోయింగ్ ఎక్కువ అని చెప్పాలి. సోషల్ మీడియాలో ఈమెకు ఉన్న ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈమె రకరకాలుగా ఔట్ ఫిట్‌లో కనిపించడం ద్వారా అన్ని భాషల ప్రేక్షకుల్లోనూ ఈమెకు గుర్తింపు లభించింది. సినిమాల్లో ఆఫర్ల కోసం చాలా ప్రయత్నించినప్పటికీ పెద్దగా ఆఫర్లు రావడం లేదు. అయినా ఇండస్ట్రీలో కొనసాగేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉంది. సోషల్ మీడియాలో ఈమె జోరు కొనసాగుతోంది. ఉర్ఫీ జావేద్ ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా కనిపించడం లేదు. గతంతో పోల్చితే ఉర్ఫీ ఎక్కువగా ఔట్ ఫిట్‌లను ట్రై చేయడం లేదు. పైగా ఈమె సోషల్ మీడియాలో రెగ్యులర్ పోస్ట్‌లను సైతం షేర్ చేయడం లేదు. దాంతో చాలా మంది ఉర్ఫీ జావేద్ కనిపించడం లేదు అంటూ కామెంట్ చేస్తున్నారు. ఉన్నట్టుండి ఉర్ఫీకి ఏమైంది అంటూ కొందరు కామెంట్ చేస్తే, మరికొందరు ఉర్ఫీకి ఇండస్ట్రీపై ఆసక్తి తగ్గిందేమో, ముందు ముందు కూడా ఆమె సోషల్ మీడియాకు మరింతగా దూరం అయ్యే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సినిమా ఇండస్ట్రీలో ఇలా వచ్చి పోయే వారు చాలా మంది ఉంటారు, అందులో ఉర్ఫీ ఒకరు అని పలువురు కామెంట్ చేస్తున్నారు.



# రాజ్‌తో సమంత..సతీమణి శ్యామాలి పోస్ట్ వైరల్

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత వ్యాక్తిగత జీవితం గురించి రోజుకో వార్త వైరల్ అవుతూనే ఉంటోంది. ఎంతో ప్రేమించిన అక్కినేని నాగచైతన్యతో విడాకుల తర్వాత సింగిల్‌గా ఉంటుంది సమంత. నాగచైతన్య రెండో పెళ్లి చేసుకోని హ్యాపి లైఫ్ లీడ్ చేస్తున్నప్పటికి సమంత కూడా రెండో పెళ్లి చేసుకుంటే బాగుంటుందని అభిమానులు, సినీ ప్రియులు కోరుకుంటు-న్నారు. అయితే కొద్ది రోజులుగా దర్శకుడు రాజ్ నిడిమోదుతో తరచు కనిపిస్తోంది సామ్.. ఎక్కడికి వెళ్లిన సమంత పక్కన రాజ్ ఉంటున్నాడు. దీంతో ఆమె వైవాహిక జీవితం పై నెట్టింట రూమర్స్ గట్టిగానే ప్రచారం అవుతున్నాయి. అయితే రాజ్ నిడిమోరుకు ఇప్పటికే పెళ్లి అయ్యింది. ఇలాంటి టైం లో తాజాగా సమంత తన ఇన్‌స్టాలో ఓ పోస్ట్ షేర్ చేసింది. ఇందులో రాజ్‌పై సమంత వాలినట్టుగా కనిపిస్తుంది. దీంతో ఈ వార్తలు మరింత పుంజుకున్నాయి. వారి బాండింగ్ రోజు రోజుకి బలపడుతుందిగా అని కొందరు కామెంట్ చేస్తున్నారు. ఈ ఫోటో సోషల్ మిాడియాలో బాగా వైరల్ అయింది. అయితే తాజాగా రాజ్ సతీమణి శ్యామాలి తాజాగా ఎక్స్ వేదికగా ఒక సందేశాత్మక పోస్ట్ పెట్టింది.. 'నా గురించి ఆలోచించి, విని, మాట్లాడేవారితోపాటు నన్ను కలిసి, నాతో మాట్లాడి నా గురించి రాసే వారందరికి ప్రేమ, ఆశీస్సులు పంపుతున్నా' అనే పోస్ట్ ను ఆమె షేర్ చేశారు. ప్రస్తుతం ఇది నెట్టింట వైరల్ గా మారింది. కొంతకాలంగా ఎలాంటి పోస్ట్ షేర్ చేయని ఆమె ఉన్నట్టుండి ఇలాంటి సందేశం ఎందుకు షేర్ చేశారా? అని, ఆమె కచ్చితంగా సమంతని ఉద్దేశించే మాట్లాడుతూంది అని కామోంట్ లు విపడుతున్నాయి.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986